నేటిధాత్రి ®

నిఖార్సయిన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

బుధవారం 23-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 173 రూ॥ 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

హైడ్రా అంటే అంత వణుకేందుకు!

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన హైడ్రాతో రియల్ వ్యాపారుల గుండెల్లో వణుకు

రియల్ వ్యాపారులు చేసిన కబ్జా కోణం

- రియల్ వ్యాపారుల గుండెల్లో గుబులెందుకు!
- రూపాయికి కొని కోటికమ్ముకున్నారు.
- పైసాకు పనికి రాని వాళ్లు కోట్లకు పడగలెత్తారు.
- మాయ మాటలే పెట్టుబడి చేసుకున్నారు.
- అబద్దాలతో అందరానంత ఎత్తుల ఆశలు చూపారు.
- తిమ్మిని బమ్మిని చేసి అమాకులను బలి చేశారు.
- ప్రజలను నమ్మించి మోసం చేశారు.
- వంచించి భూములు అంటగట్టారు.
- ఆశలు చూపించి అన్యాయం చేశారు.
- ప్రజల బలహీనతలతో ఆడుకున్నారు.
- పైసా పైసా కూడబెట్టుకున్న సొమ్ముకు రెక్కలు తొడిగేలా చేశారు.
- వాళ్ల చేతుల్లో నుంచి ఎగిరి మీ ఖాతాలో పడేలా చేసుకున్నారు.
- ఇప్పుడు రియల్ ధమాలౌతోందని గుండెలు బాదుకుంటున్నారు.
- చెరువులను చెరపట్టిన నాడు తెలియదా!
- కుంటలు పూడ్చిన నాడు గుర్తుకు లేదా!
- నాళాల ఆనవాలు చేసినప్పుడు కనిపించలేదా!
- ఎకరాలు వేలకు కొన్నారు.-కోట్లలో బేరాలు చేశారు.
- అప్పనంగా భూములు కబ్జాలు పెట్టారు.
- ప్రభుత్వ భూములు మాయం చేశారు.
- మట్టి ముట్టుకుంటే బంగారమౌతుందన్నారు.
- ప్లాట్లే బంగారు బాతుగుడ్లన్నారు.
- జనం చేతిలో చిల్లి గవ్వ లేకుండా చేశారు.
- జనం నెత్తిన చెయ్యి పెట్టి వాయిదాల పేరుతో కోట్లు వసూలు చేశారు.
- సక్రమం కాని భూములు చూపించి బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టారు.
- వ్యాపారం పేరుతో కోట్ల కొద్ది రుణాలు తీసుకున్నారు.
- రియల్ పేరుతో విలాసవంతమైన జీవితాలు అనుభవించారు.
- హైడ్రా రాకతో మొసలి కన్నీరు కారుస్తున్నారు.
- తిన్నది కక్కాల్సి రావడంతో లబోదిబో మంటున్నారు.

EXCLUSIVE నేటిధాత్రి

హైదరాబాద్,నేటిధాత్రి:

అమ్ముకోవడానికి అలవాటు పడ్డవారు ఆగలేరు. కొనుక్కునే శక్తి వున్నవారిని ఎవరూ ఆపలేరు. కాని అమ్మకాలు ఆగిపోయాయంటూ గగ్గోలు పెట్టినంత మాత్రాన నిజం అబద్దంకాదు. అబద్దాలు వాస్తవాలు కావు. తెలంగాణలో రియలెస్టేట్ పడిపోయిందా? ఇలాంటి మాటలు చెప్ప, తెలంగాణ ఎకానమిలో గందరగోళం సృష్టిస్తే సరిపోతుందా? తెలంగాణలో ఎక్కడా రియల్ వ్యాపారం ఆగిపోలేదు. కాని తెలంగాణ ప్రజల్లో చైతన్యం పెరిగింది. రియల్ వ్యాపారులు చెప్పే మాటలను గుడ్డిగా నమ్మే కాలంపోయింది. రియల్ వ్యాపారుల మాటలకు మోసపోయ అవకాశం లేకుండాపోయింది. వాళ్లుచెప్పిందే విని కొనుగోలు చేయడం ఆగిపోయింది. కాకపోతే తెలంగాణలో రియల్ మోసపు వ్యాపారం చేసేవారికి ఎదురుదెబ్బ తగిలింది. తగాల్సిందే. లేకపోతే తెలంగాణలో సామాన్యులకు గుంట స్థలం కూడా అందుబాటులో లేకుండాపోయింది. కనీసం నివాసానికి వంద గజాలు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండాపోయింది. ఒక రకంగా బాదపడాల్సివస్తే తెలంగాణలో సామాన్యులు కలత చెందాలి. తమకు ఎందుకంటే తమ స్థోమతకు వంద గజాలు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండాపోయిందని బాధపడాలి. అంతే కాని రియల్ వ్యాపారులకు ఉలుకెందుకు ? గుబులెందుకు? గుండెల్లో బుల్లోజర్లు పరిగెత్తుడం ఎందుకు? రియల్ వ్యాపారానికి తెరతీసిన వాళ్లలో తెలంగాణ వాళ్లు కేవలం పది శాతం కూడా లేరు. తెలంగాణలో రియల్ వ్యాపారం చేసిన వారంతా ఆంధ్రాకు చెందిన నాయకులు, వారి అనుచరలు, వ్యాపారులు మాత్రమే చేశారు. ఒక్క హైదరాబాద్ పరిసర ప్రాంతాలే కాదు, ఆదిలాబాద్ వరకు వెళ్లికూడా రియల్ వ్యాపారం చేసిన వారిలో ఎక్కువ శాతం ఆంధ్రా వ్యాపారులే. తెలంగాణలో హైడ్రా వల్ల బాధపడుతున్నదంతా ఆంధ్రా వ్యాపారులే. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో చెరువులు ఆక్రమణలు చేసింది ఆంధ్రాకు చెందిన వ్యాపారులే. అక్కడ కొనుగోలు చేసిన వాళ్లు ఆంధ్రాకు చెందిన వాళ్లే. అంతే తప్ప రియల్ వ్యాపారం విస్తరించిన తర్వాత హైదరాబాద్ చుట్టుపక్కల స్థలాలు గాని, భూములు కాని కొనుగోలు చేసిన వారిలో తెలంగాణకు చెందిన వాళ్లు పడికెడు మంది కూడా లేరు. సినీ రంగానికి చెందని వాళ్లెంతో మంది హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో వందలాది ఎకరాలు కొనుగోలు చేశారు. వేలల్లో ఎకరాలకొద్ది భూములు కొనుగోలు చేశారు. ఇప్పుడు వాటి విలువ కోట్ల చేర్చుకున్నారు. భహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు విచ్చలవిడిగా పెంచింది వ్యాపారులే. అలాంటి వాళ్లు ఇప్పుడు తమ భూముల అమ్మకాలు తగ్గిపోవడం, వారు వేసిన వెంచర్లు ఆగిపోవడం, చేపట్టిన నిర్మాణాలు దుమ్ము పట్టిపోతుంటే కలత చెందుతున్నారు. సరిగ్గా ఇరవై ఏళ్ల క్రితం కోకాపేటలో ఎకరం భూమి ఇరవై వేలు. కాని ఇప్పుడు ఎకరం వంద కోట్లు. ఎన్ని రెట్లు పెంచేశారు. కోకాపేట లాంటి ప్రాంతంలో స్థానికులైన వారు కంటికి కూడా కనిపించకుండాపోయారు. ధరలొస్తున్నాయి కదా? అని అక్కడ కొంత లాభానికి కొనుగోలు చేసి దూరం వెళ్లిపోయారు. ఆ భూముల్లో వ్యాపారం చేసి వేలల్లో కొన్న భూములను కొట్లకు అమ్ముకుంటున్నారు. ఇంకా దిగులు చెందుతున్నట్లు రియల్ వ్యాపారులు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఇక్కడ ఇంకో మాట కూడా చెప్పుకోవాలి. పసాకు కూడా పనికి రాని వాళ్లంతా కోట్లకు పడగలెత్తారు. చదువుకున్న వాళ్లంతా ఉద్యోగాల కోసం పాకులాడుతుంటే, ఏ చదవు లేని వాళ్లంతా రియల్ వ్యాపారం చేశారు. ఇదర్‌కా మాల్ ఉదర్, ఉదర్ కా మాల్ ఇదర్ అన్నట్లు చేసి వ్యాపారంలో ఆరితేరిపోయారు. మాయ మాటలే పెట్టుబడిగా మార్చుకున్నారు. మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలు నిండా ముంచారు. ఉమ్మడి రాష్ట్రంలోని నాయకులు ఒత్తిళ్ల మేరకు అధికారులు రిజిస్ట్రేషన్లు చేశారు. చెరువుల్లో భూములున్నా పనికి రాకుండాపోతున్నాయని దిగులుతో రైతులు వాటిని అమ్ముకున్నారు. ఒకనాడు ఎకరాల కొద్ది భూములు చేతిలో వున్న రైతులు నేడు చేతిలో చిల్లి గవ్వలేకుండా చేసుకున్నారు. చిల్లిగవ్వకు కూడా పనికి రాని వాళ్లు రియల్ వ్యాపారం చేసి కోట్లకు పడగలెత్తారు. చెరువుల్లో ఎఫ్‌టిఎల్ పరిధిలో వున్న భూములను అమ్ముకోరాదు? కొనుగోలు చేయరాదు? అన్న సంగతి అధికారులకు ఆనాడు తెలుసు. ఇప్పుడు తెలుసు. ఆ భూములు కేవలం వ్యయసాయం కోసం మాత్రమే వినియోగించాలని అధికారులకు తెలియందికాదు. కాని సాగు పేరుతో కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు చేసుకొని, అదికారుల మీద ఒత్తిడి చేసి, వారి కక్కుర్తిని ఆసరాగా చేసుకొని పెద్దఎత్తున లంచాలు ముట్టజెప్పి హైదరాబాద్ చుట్టూ వున్న చెరువులన్నీచెరపట్టారు. చెరువుల ఆనవాలు లేకుండా చేశారు. అది ఇక పరాకాష్టకు చెరుకున్న దశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను తెచ్చారు. దాంతో రియల్ వ్యాపారుల గుండెలు అదిరేలా చేశారు. ఒకప్పుడు చెరువులను ఆక్రమించి భూముల్లో ప్లాట్లు చేసి అమ్మారు. ఇప్పుడు చెరువులను పూడ్చి హైరేజ్ బిల్డింగుల పేరుతో అంతస్థుల మీద అంతస్థులు నిర్మాణం చేసి ప్రజలను ఆకర్షిస్తున్నారు. చెరువుల పక్కనే పెద్ద పెద్ద అప్పార్టుమెంట్లు నిర్మాణం చేస్తున్నారు. చెరువు పక్కనే ఆహ్లాదకరమైన వాతావరణం వుంటుందని ప్రజలను నమ్మించి లక్షల్లో అమ్మకాలను కోట్లలోకి మార్చారు. హైదరాబాద్ నగరంలో హైరేజ్ బిల్డింగులను పెద్దఎత్తున నిర్మాణాలుచేసి కోట్లకు అమ్ముతున్నారు. జనం కూడా ఎగబడి కొన్నారు. కాని చెరువుల్లోనే ఆ బిల్డింగులు కట్టారని ప్రజలు తెలుసుకోలేకపోయారు. వ్యాపారులు చెప్పకుండా దాచేశారు. వారికి అధికారులు అన్ని రకాల అనుమతులు ఇచ్చేశారు. అమాయకులైన ప్రజలు వాటిని గుడ్డిగా నమ్మి మోసపోయారు. ఇకపై అలాంటి మాయ మాటలు చెప్పి వ్యాపారాలు చేసే అవకాశం లేకపోవడంతో రియల్ వ్యాపారులు హైడ్రాను తప్పు పడుతున్నారు. తాము అన్యాయమైపోతున్నామని గగ్గోలు పెడుతున్నారు. రియల్ వ్యాపారం మందగించిందని లేనిపోని వార్తలు సృష్టిస్తున్నారు. ప్రజలకు అవసరం లేకున్నా అత్యాశలు చూపించి భూములు అమ్ముకున్న నాడు తాము మోసం చేస్తున్నామని రియల్ వ్యాపారులకు తెలియదా? ఒక జీవిత కాలంలో సంపాదించే సంపాదనను కొన్నితరాలు కూర్చున్నా తరగనంత సంపాదించామన్న విషయాలు తెలియకనా? ఇంకా మోసం చేయడానికి అవకాశం లేకపోవడంతో రియల్ వ్యాపారులు ఆగమౌతున్నారు. లేని పోని అబద్దాలు సృష్టిస్తున్నారు. ఇప్పుడు ఒక రకంగా బాదపడాల్సివస్తే సామాన్యులు బాధపడాలి. రియల్ వ్యాపారుల మాయ మాటలు నిమ్మి మోసపోయిన వాళ్లు బాధపడాలి. అందుకే ప్రజలను వంచించి చెరువుల్లో భూములు అంటగట్టిన రియల్ వ్యాపారుల నుంచి వసూలు చేసి బాధితులకు అందించాలి. అప్పుడే రియల్ వ్యాపారాల్లో మోసాలు జరగవు. తాము కొనుగోలు చేసిన చిక్కులు లేని భూముల్లో కొంత లాభానికి భూముల వ్యాపారం చేయాల్సిందిపోయి బంగారు బాతును ఒక్కసారి కోసుకు తిన్నట్లు ఇరవై ఏళ్లలో వందల ఏళ్ల సంపాదన కూడబెట్టుకున్నారు. తరతరాలకు సరిపడ ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇంకా రియల్ వ్యాపారులు చేతుల్లో వేల ఎకరాల భూములున్నాయి. వాటిని అడ్డికి పావుసేరు అమ్ముకున్నా రూపాయి లాస్ కూడా కాదు. ఇదిలా వుంటే ఏ రియల్ వ్యాపారి తన సొంత సొమ్ములతో వ్యాపారం చేయలేదు. పెద్దఎత్తున బ్యాంకుల ద్వారా కోట్లలో రుణాలు తీసుకున్నారు. ఎక్కడ వాటిని చ చెల్లించాల్సి వస్తుందో అన్న అనుమానంతో అన్యాయమైపోతున్నామని అంటున్నారు. బ్యాంకులకు ఎగనామం పెట్టేందుకు ఎదురుచూస్తున్నారు. తాము నిర్మాణం చేసిన బిల్డింగులు అమ్ముకాలు సాగడం లేదని సాకులు చెబుతున్నారు. రియల్ వ్యాపారం డమాల్ అయ్యిందని గుండెలు బాదుకుంటున్నారు. ఎక్కడ తిన్నది కక్కాల్సివస్తుందో అని ఆందోళన చెందుతున్నారు. ఇంతకంటే ఏమీ లేదు. రియల్ వ్యాపారుల నాటకాల్లో నిజం లేదు. భూములు అమ్మినాడు అబద్దాలే చెప్పారు. ఇప్పుడు అవే అబద్దాలతో తప్పించుకోవాలని చూస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

నేటిధాత్రి®

నిర్భయమైన వార్త నిజమైన గళం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

బుధవారం 23-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 173 రూ॥ 6.00

మీరో మేమో చూసుకుందామా! తేల్చుకుందామా!?

▸▸తిరుమలలో మాకు ప్రాధాన్యమివ్వరా! ▸▸స్వామి వారి దర్శనం మాకు కల్పించరా!

▸▸ఎమ్మెల్యే అనురుధ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ సవాల్.

▸▸అన్నదమ్ములమని చెప్పుకుంటూనే తిరుమల రానివ్వరా!

▸▸తెలంగాణ అసెంబ్లీ, మండలిలో తీర్మానం చేయమంటారా!

▸▸మేము కూడా అలాగే అనుకుంటే హైదరాబాద్ రాగలరా! ▸▸హైదరాబాద్ లో వ్యాపారాలు చేయగలరా!

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర నాయకులంటే ప్రజలంటే టిటిడి మరీ చిన్న చూపు చూస్తోంది. అదే తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర నాయకులకు ఎంతో విలువనిస్తోంది. తెలుగు వారిగా ఆరు దశాబ్దాల పాటు కలిసివున్నాము. విడిపోయినా అన్నదమ్ములుగా కలిసివుంటున్నాము. అందులో తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం చూపిస్తున్న ఆదరణ, ఉదాసీనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో లేదు. అందుకే తిరుమలకు వెళ్ళిన తెలంగాణ ప్రజలకు, నాయకులకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదు. తెలంగాణ నుంచి భక్తులు వెళ్లేది కేవలం స్వామి వారి దర్శన భాగ్యం కోసమే. ఎంతో భక్తితో శ్రీవారి దర్శనం చేసుకొని, స్వామి వారిని కళ్లారా చూసుకొని, ఆ క్షణంలో దైవ సాక్షి మనసారా తన్మయత్వానికి లోనుకావాలని తిరుమల వెళ్లే ప్రతి భక్తుడికి వుంటుంది. సంపన్నులైతే దేవుడిని దర్శించుకోవాలనుకున్న ఆలోచన కలిగిన వెంటనే వెళ్లగలిగే వారు వుంటారు. నెలకోసారైనా స్వామి వారిని దర్శించుకోవాలన్న భక్తి కలిగిన వారు కూడా వుంటారు. సామాన్యులు కొన్ని నెలల పాటు, సంవత్సరాల పాటు దేవదేవుని దర్శనం కోసం ఎదురు చూస్తుంటారు. అలాంటి వారు మా మంత్రి, మా ఎమ్మెల్యే, మా ఎంపి, మా ఎమ్మెల్సీ తో లెటర్ తీసుకెళ్లితే స్వామి వారి దర్శనం తొందరగా జరుగుతుందని ఆశపడతారు. అలాంటి వారికి నాయకులు లెటర్లు ఇస్తుంటారు. అలా తెలంగాణ నాయకులు ఇచ్చే ఉత్తరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిటిడి బోర్డు కొంత కాలంగా పట్టించుకోవడం లేదు. తెలంగాణ భక్తులకు ప్రాధాన్యతనివ్వడం లేదు. అంతేకాకుండా తెలంగాణ నాయకులకు కూడా రాను రాను తిరుమలలో విలువలేకుండా పోతోంది. ఎంతో భక్తితో వెళ్లే భక్తులకు కూడా టిటిడి నిర్ణయాలు చిరెత్తుకొస్తున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి, కొన్ని నెలలపాటు కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ము ఖర్చు చేసుకొని తిరుమలకు వెళ్తే దేవుణ్ణి కళ్లారా చూసుకోలేకపోతే ఆ బాధ ఎలా వుంటుందో చాలా మందికి అనుభవమే. అలాంటప్పుడు ఆ భక్తులలో ఆక్రోషం రాకుండా వుంటుందా? అదే ఇప్పుడు జరిగింది. జడ్చర్ల ఎమ్మెల్యే అనురిద్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ లు తిరుమలకు వెళ్లారు. స్వామి వారి దర్శనం కోసం వాళ్లు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. దాంతో వారికి చిరెత్తుకొచ్చింది. తిరుమలకు తెలంగాణ భక్తులు వస్తే కనీస సదుపాయాలు కల్పించలేరా? తెలంగాణ భక్తులంటే టిటిడికి అంత చిన్నచూపైందా? మేము కూడా అలాగే అనుకుంటే ఆంధ్రప్రదేశ్ నాయకులు తెలంగాణలో అడుగుపెట్టగలరా? అని తిరుమల కొండ మీదనే నిలదీశారు. తెలంగాణ ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు. అదీ కాంగ్రెస్ పార్టీ నాయకుల శక్తి అని కూడా తెలంగాణ ప్రజలు కొనియాడుతున్నారు. దైవ దర్శనం విషయంలో ఇంత వివక్ష చూపుతున్న వారిపై తెలంగాణ కన్నెర్ర చేస్తే ఎలా వుంటుందో ఏపి గడ్డపై నుంచి హెచ్చరిక జారీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు మెచ్చుకుంటున్నారు. గత ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని ఎంతో మంది భక్తులు తీసుకెళ్లినా స్పందించలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్పందించి అసలైన తెలంగాణ వాదులు అనిపించుకున్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వాళ్లే అసలైన తెలంగాణ వాదులు. పక్క రాష్ట్రంలో మనకు విలువ లేకపోతే కూడా ఇంత కాలం మౌనం వహించిన గత పాలకుల కళ్లు తెరిపించేలా కాంగ్రెస్ నాయకులు తెగువను చూపించారు. తెలంగాణ ప్రజలలో మరింత మనోధైర్యాన్ని నింపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. తెలంగాణ అసెంబ్లీ, మండలిలో తీర్మానం చేయమంటారా! హైదరాబాద్ రాకుండా అడ్డుకోమంటారా!! మా సత్తా ఏమిటో చూపమంటారా? అని సవాలు చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను తెలంగాణ ప్రజలు అభినందిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. వారి తెగువను చూసి గర్వపడుతున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్

రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది : కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్

10 లో

డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

- నాటు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు
- అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం
- డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు
- డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా
- అమరావతి డ్రోన్ సమ్మిట్'లో సీఎం చంద్రబాబు

అమరావతి,నేటిధాత్రి:
డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన

10 లో

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

గురుకులాలను బాగు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్

మెదక్ జిల్లా ,నేటిధాత్రి:
మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

10 లో

వదిలిపెట్టాం

- బీజేపీ ర్యాలీలో దుండగులు చేరారు
- ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరిక

హైదరాబాద్,నేటిధాత్రి:
ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా

10 లో

మీకు.. మీ పార్టీకి ఓ దండం..

- ఇకనైనా మమ్మల్ని బతకనివ్వండి..
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్

10 లో

చంద్రబాబుది ఎప్పుడూ ముందు చూపే

- భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు
- 1995లోనే విజన్ 20 గురించి చెప్పారు
- ఆనాడు బాబు కృషి వల్లనే హైదరాబాద్ అభివృద్ధి
- ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గురించి ఆలోచన చేస్తున్నారు
- టెక్నాలజీ అభివృద్ధిపై బాబు ఎప్పుడూ విజినరీయే
- డ్రోన్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి రామ్మోహన్ పొగడ్తలు

10 లో

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కేటీఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

10 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘూఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
23-10-2024 బుధవారం

మానవత్వం చాటుకున్న పోలీసులు...

తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లిమండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం మృతి చెందిన జంగపే ల్లి. బాబు అకాల మరణం చెందగా చెల్లించిన పోలీసులు వారి కుటుంబానికి సంతాపం తెలియజేసి వారికి తోచినంతగా 50 కేజీల బియ్యం అందించిన తంగళ్ళపల్లి పోలీసులు చనిపోయిన కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భద్రాచలం, నేటిధాత్రి :
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగొలేక ప్రైవే ట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మె ల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజే

సారు. శిల్పినగర్ కాలనీ చెందిన ఉపేందర్ కు 60000 వేల రూపాయల చెక్కను అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల 'ఆరి'గోస

- క్వింటాల్ కు 200 నుంచి 300 రూపాయల కటింగ్
- మార్కెట్లో ఒక రేటు.. మిల్లులకు వచ్చిన తర్వాత మరో రేటు

జమ్మికుంట, నేటిధాత్రి :
ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద మార్కెట్గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట పత్తి మార్కెట్లో రైతులు ఆరిగోస పడుతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు మార్కెట్లో బహిరంగ వేలం ద్వారా క్వింటాలుకు మద్దతు ధర నిర్ణయించిన తర్వాత మిల్లుల్లోకి వెళ్లిన తర్వాత 200 నుంచి 300 రూపాయలకు తగ్గించుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో తెల్లభంగారం తెల్లబోతుంది. గిట్టుబాటు ధర లేక రైతు దిగాలు చెందుతున్నాడు. స్థానిక మార్కెట్ యార్డులో సెప్టెంబర్ 24నుండి కొత్త పత్తి కొనుగోళ్ళు ప్రారంభం అయ్యాయి. అప్పటి వరకు పాత పత్తి ధర క్వింటాల్ గరిష్టంగా రూ.7600 పలికింది. కొత్త పత్తి ధర క్వింటాల్ గరిష్టంగా రూ.6611నుండి ప్రారంభం అయింది. ప్రభుత్వ మద్దతు ధర రూ.7521గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ 7వ తేది వరకు పాత పత్తి విక్రయాలు ముగిసి పోయాయి. పాత పత్తి విక్రయాలు పూర్తి అయ్యేసరికి క్వింటాల్ రూ.7400వరకు ధర పలికింది. తాజాగా సోమవారం నాటికి కొత్త పత్తి ధర గరిష్టంగా క్వింటాల్ రూ.6800 పలికింది. గడిచిన 23రోజులుగా కొత్త పత్తికి రూ.6611నుండి రూ.7వేలు లోపు మాత్రమే ధర పలికింది. ఈ సంవత్స రం కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర రూ.7521 నిర్ణయించింది. ప్రస్తుతం మార్కెట్ యార్డులో మద్దతు ధర కంటే రూ.721 తగ్గించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గరిష్టంగా రూ.6800 పలుకుతున్న కనిష్ట ధర మాత్రం రూ.6వేలు పలుకుతుంది. అవరేజ్ ధర రూ.6600 మించడం లేదు. జమ్మికుంట మార్కెట్కు తీసుకు వచ్చిన పత్తిలో ఫేమస్ శాతం 12 కంటే ఎక్కు వగా ఉందంటూ వ్యాపారులు అందిన కాడికి దండు కుంటున్నారు . ఇదేమిటి అని ప్రశ్నించిన రైతులకు మాత్రం చుక్కెదురవుతుంది. రైతులు మాత్రం సీసీఐ వస్తె మద్దతు ధర లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంలో నామమాత్రంగా కొనుగోళ్ళు ప్రారంభించిన నవంబర్ మొదటి వారం నుండి కొనుగోళ్ళు రెగ్యులర్ గా కొనసా గుతాయి. అకాల వర్షాల కారణంగా రైతులు సతమతం అవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీసీఐ కొనుగోలు చేస్తనే రైతుకు కాస్తైనా గిట్టుబాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి. జమ్మికుంట పత్తి మార్కెట్ కు మంగళవారం పత్తి నిల్వలు ఎక్కువగా రావడంతో రైతులతో సందడి వాతావరణం నెలకొంది.
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు 1630 క్వింటాళ్ల పత్తి రాగా వ్యాపారులు వేలంపాట ద్వారా గరిష్ట ధర 6800, మాడల్ 6700, కనిష్ట ధర 6000 చొప్పున కొనుగోలు చేశారు. అదేవిధంగా సంచులలో 26 కింటాల పత్తి రాగా గరిష్టదర 6400 చొప్పున మరియు కనిష్టదర 6000 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కొత్త పత్తి క్రమక్రమంగా రావడం పెరుగుతుండడంతో వ్యాపారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడు ధరలను తక్కువగా నిర్ణయించుతూ తేమ ఉందని కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు అన్నదాతలు పేర్కొన్నారు. బహిరంగంగా వేలంపాట ద్వారా కొనుగోలు జరిగినప్పటికీ తీరా మిల్లులకు వెళ్లిన తర్వాత ధరలు చేంజ్ అవుతున్నా యని రైతులు వాపోతున్నారు. వేలంపాట ద్వారా క్వింటాలకు ఎంత చొప్పునైతే కొనుగోలు చేస్తారో అదే ధరను మిల్లుల్లోకి తరలించిన తర్వాత చెల్లించే విధంగా మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరారు.

నీటి కొరత ఉన్నందున ప్రత్యాత్నమా నీటి సరఫరా

తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగడపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామం లో మిషన్ భగీరథ పైపులు పలగడం వలన నీటి కొరత అప్పుడప్పుడు రావడంతో గ్రామప్రజ లు నీటి కొరత ఎదుర్కోవడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డి నేటర్ మధుకర్పై అధికారులతో మాట్లాడి శాశ్వతపరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరారు బోరు ఉన్న స్థలంలో గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి బోర్ స్టార్ట్ చేపించి ప్రజలకు నీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకున్నారు అలాగే బోరు లేని ఏరియాలో గ్రామపంచాయతీ నుండి వాటర్ ట్యాంకర్ను పంపుతున్నామని గ్రామపంచాయతీ అధికారులు తెలియజేశారు ఎలాగైనా నీటి

సమస్య శాశ్వతంగా పరిష్కారమే దిశగా సంబంధిత అధికారులు కానీ నాయకులు గానీ చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఏవైఎస్ ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతి వేడుకలు

చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ (భూపాలపల్లి) జిల్లా చిట్యా ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్షుడు సరిగొ మ్మల రాజేందర్ అధ్యక్షతన లికొమురం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవైఎస్ ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్లి హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చేందు కు ఎంతో కృషి చేశారని తెలిపారు. నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జ న్యాలను ఎదిరించి వీరోచితంగా పోరా డారని, ఆదివాసీ ల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన

నాయకుడిని తెలిపారు. జల్ –జంగిల్ –జమీన్ అని నినదించి ఆదివాసీల హుక్కులు సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల నాయకుడన్నారు . ఆదివాసీ ల గురించి కొమురం భీం చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ ఏం అర్ పిఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ళ ఓదేలు నాయకులు మైదానం శ్రీకాంత్ జేరుపోతుల ఓదేలు నోముల శివ శంకర్ అశోక్ సదయ్య మాసు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి పీ.హెచ్.సీ. సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చందుర్తి పీ.హెచ్.సీ నూతన భవన పనుల పరిశీలన

చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి మండల కేంద్రంలో పీ హెచ్ సీ నూతన భవన తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయా లని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తిలో రూ. 1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని అన్ని గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన ఆవరణను మొత్తం శుభ్రం చేయించాలని ఎంపీడీఓను ఆదేశిం చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భవనంలో తుది దశ పనులను త్వరగా

పూర్తి చేసి, ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కు సూచించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ రమేష్ కుమార్, టీచర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగా పెండింగ్ సమస్యలు వెంటనే పరీక్షించాలి

తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో భోజన విరామ సమయంలో తెలంగాణ ప్రాంత రాజన్నసిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయ సంఘ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి డిఏలు పిఆర్సి ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను మెడికల్ జిపిఎఫ్ రిటైర్మెంట్ సరెండర్ లీవ్ సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్నాగహ కార్యక్రమంలో నేడు మండలంలో పలు పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం చేపడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తపస్ రాష్ట్ర జిల్లా మండల మరియు ఉ పాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.

పెండింగ్ చెక్కులను పంపిణీ చేసిన
తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్

వరంగల్ జిల్లా, నేటిధాత్రి :
ఆయిల్ ఫెడ్ సంస్థ లో పని చేసి పదవి విరమణ పొందిన 25 మంది ఉద్యోగుల కు రూ.7.50 లక్షల రూపాయల చెక్ లను మంగళవారం పరిశ్రమ ల భవన్ లోని తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ ఛాంబర్ లో రాఘవ రెడ్డి ఉద్యోగుల కు అందజేసారు. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న ఉద్యోగులు చైర్మన్ రాఘవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

మండల బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తున్న యువ నాయకుడు

తుంకులపల్లి సంతోష్ రావు...

కొల్చారం (మెదక్), నేటిధాత్రి :
మెదక్ జిల్లా కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తున్న కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు. సంతోష్ రావు బిఆర్ఎస్ పార్టీలో చీడపురు అనే వార్తలు గత మూడు రోజుల క్రితం ఒక చానల్లో వచ్చిన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువత నాయకులు తప్పుబట్టారు. సంతోష్ రావు యువతకు ఆదర్శంగా నిలుస్తూ, బిఆర్ఎస్ పార్టీకి పగలు రాత్రి అనక పనిచేస్తూ కొల్చారం మండలాని కి ఆదర్శంగా నిలుస్తున్నాడు. దసరా, ఉగాది , సంక్రాంతి పండగలు వచ్చిందంటే యువకులకు వివిధ గ్రామాలలో క్రికెట్ ప్రోగ్రాం, కబడ్డీ, వాలీబాల్ ప్రోగ్రాం ఆట పోటీలు నిర్వహించి తన సొంత డబ్బులతో యువతను ముందుకు నడిపిస్తున్నాడు. ఎవరైనా ఆపదలో ఉంటే

వారికి తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీకి మచ్చలేని నాయకుడుగా నిలుస్తున్న యువ నాయకుడు సంతోష్ రావు అని చెప్పుకోవచ్చు...

ప్రజా ప్రభుత్వంలోనే గ్రామీణాభివృద్ధి

- ప్రగతి పథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం...
- నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో నూతన సిసి రోడ్ల ప్రారం భోత్సవం మరియు శంకుస్థాపన కార్యక్రమా లకు, అదేవిధంగా గ్రామపంచాయతీలో ప్రజల సమస్యలపై సమీక్ష సమావేశానికి విచ్చేసి అక్కడి ప్రజలతో మాట్లాడుతూ సమ స్యలు తెలుసుకుంటూ వాటిపై అధికారులతో చర్చిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనస

భ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులతో ప్రజల సమక్షంలోనే మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే పంచాయతీలలో నిటి సరఫరా గురించి, కరెంటు సమస్యల గురించి, ఇరిగేషన్, విద్య వైద్యం అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారంలోగా అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశిం చారు. ఈ నెల ఆఖరి లోగా ఇందిరమ్మ ఇండ్ల పథకం మరియు కొత్త ఫ్యామిలీ కార్డు సర్వే జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని తెలియ జేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తానై చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు సయ్యిద్ ఇక్బాల్ హుస్సేన్, సమత్ బట్టుపల్లి మాజీ సర్పంచులు పోలే బోయిన తిరుపతయ్య, శ్రీవాణి, బట్టుపల్లి మాజీ సర్పంచ్ తొలెం నాగేశ్వ రరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, గోగ్గలి రవి, జలగం కృష్ణ, వట్టం చుక్కయ్య, బుడు గుల మధు, తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి మహిళ మృతి

జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన జొన్నల స్వరూప (41) అనే మహిళ ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలికి ఉన్న తన పత్తి చేనువద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళడానికి మార్గ మధ్యలో రైలు పట్టాలు దాటే క్రమంలో దిగువ లైన్ లో వెళ్లే ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ ప్రమాదవశత్తుగా డీకొనంగా చనిపోయినది. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

దేశంలోని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బెదిరింపులు

దెస్క్, నేటిధాత్రి :
దేశ రాజధాని ఢిల్లీలోని రోహణిలో పేలుడు ఘటన మరువకముందే మరోసారి సీఆర్పీఎఫ్ పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు ఈ–మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. నైట్రేట్ ఆధారిత పేలుడు పదార్థాలను తరగతి గదుల్లో అమర్చినట్లు దుండగుడు మెయిల్లో పేర్కొన్నాడు. ఉదయం 11 గంటల్లోగా అన్ని పాఠశాలలను ఖాళీ చేయాలని అన్నాడు. కాగా, ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చేర్యాల పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

చేర్యాల, నేటిధాత్రి :
అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చేర్యాల పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం చేశారు చేర్యాల పట్టణ పరిసరాల స్కూల్స్ విద్యార్థు లు పెద్ద ఎత్తున చేరుకున్నారు వచ్చిన వారికి పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఎటువంటి కార్యక్రమాలు చేస్తారు మరియు పోలీస్ స్టేషన్లో ఉన్న ఆయుధాలపై అవగాహన కార్యక్రమాన్ని చేర్యాల ఎస్సై నిరేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నవీన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుళ్లు స్వామి బాబు వెంకట్ మహిళా కానిస్టేబుల్ మంజుల మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-10-2024 బుధవారం

ఉమ్మడి వరంగల్ జిల్లా బీఎస్పీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష

హన్మకొండ, నేటిధాత్రి :
హన్మకొండ హరిత కాకతీయ హోటల్ లో బీఎస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్. ఆయనతో పాల్గొన్న రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం రాష్ట్ర కార్యదర్శులు దార్ల శివరాజు,. కోశాధికారి నాయిని ప్రణయ్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లంపెల్లి సారయ్య ఉమ్మడి జిల్లా ఇంఛార్జీలు, జిల్లా అధ్యక్షులు, 12

నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

ఏకు శంకర్ మాదిగ

పరకాల, నేటిధాత్రి :
మండలంలోని కామరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు తిక్క శీను మాదిగ ఆధ్వర్యంలో గ్రామ శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏకు శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి

లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బోర్ర రాజయ్య,శ్రీపతి ఐలయ్య,మాజీ వార్డ్ మెంబర్ జేరిపోతుల రాజు, తిక్క భద్రయ్య, నాగయ్య, దిలీప్, రఘుపతి, యశ్వంత్, వినయ్,రాకేష్ మాదిగ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద..
- ఆరోగ్య శ్రీ లో వర్తించని ఆపరేషన్..
- మధ్య తరగతి కుటుంబం నానా అవస్థలు...

పర్వతగిరి, నేటిధాత్రి :
పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన బోంపెల్లి వేణుగోపాల్ రావు హైదరాబాద్ లోని ప్రైవెట్ జాబ్ చేస్తు చాలి చాలని జీతంతో తన భార్యను పోషించుకుంటు అద్దెఇంట్లో ఉంటు జీవితం కోనసాగిస్తున్న తరుణంలో విధి ఆడే వింత నాటకంలో ఒక్కసారిగా వారి కుటుంబాన్ని గుండేపోటు అనే మహమ్మారి కభలించింది.. ఒకవైపు చాలిచాలని జీతం స్వగ్రామంలో పోలంకాని కనీసం ఉండటానికి ఇల్లుకుడా లేని పరిస్థితి..గుండెలో ముడు బ్లాకులు ఉన్నాయని బెలున్స్ ద్వారా ఆపరేషాన్ చేయిస్తేనే బ్రతుకుతాడని ఆరోగ్య శ్రీ లో వర్తించదని ఐదు లక్షలు రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పగా స్థానిక కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు తిసుకువెళ్ళగా రెండున్నర లక్షల రూపాయలు సియంఆర్ ఎఫ్ ఎల్వోసి ద్వార ఇప్పించంగా ఇంకా రెండున్నర లక్షల రూపాయలు లేక ఆపరేషన్ చేయించుకోలేదని దాతలు ముందుకు వచ్చి తనకు ఆర్థిక సహాయం చేయాలని

బాదితుడు వేణుగోపాల్ రావు అతని భార్య వెడుకుంటున్నారు.
దయచేసి చేసి ఆర్థిక సహాయం చేయదలచిన వారు బాదితుడి ఫోన్ పే గోగుల్ పే గాని ఫోన్ నెంబర్ 9491176210 లేదా బ్యాంకు అకౌంట్ నెంబర్ కెనరా బ్యాంకు అకౌంట్ నెంబరు 110126379345,, IFSC NO: CNRB 0013607 చేయమని వేడుకుంటున్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు

మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి శశికాంత్

నల్లబెల్లి, నేటిధాత్రి:
రైతులకు అనుమతి లేని బయో మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి శశికాంత్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణంలో తనిఖీ చేపట్టి పలు రిజిస్టర్ లను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ మొదలవడంతో రైతులు విత్తనాల కోసం వచ్చే సమయంలో తప్పనిసరిగా ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని అదేవిధంగా తప్పనిసరిగా రైతు సంతకాన్ని తీసుకోవాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎరువులను రైతులకు అందించాలని ఆయన సూచన చేశారు. బయో మందులు విక్రయించే సంబంధిత డీలరు తప్పనిసరిగా కోర్టు అనుమతుతో కూడిన పత్రాన్ని దుకాణంలో ఉంచుకోవాలని లేని పక్షంలో సంబంధిత డీలర్ లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఓపి సేవలకు ఆధార్ కార్డు తప్పనిసరి

నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్.

నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ జిల్లా జనరల్ హాస్పిటల్‌లో ఔట్ పేషెంట్ కు వచ్చే రోగులు అందరూ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురా వాలని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్య మోహన్ దాస్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి ఔట్ పేషెంట్ కు వచ్చే రోగులకు ల్యాబ్ టెస్టుల కోసం, రక్త ,మూత్ర పరీక్షలకు ఆధార్ కార్డు నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.
దీంతో ఓపి రోగుల రిపోర్టులు పంపడానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డుతో పాటు ఏదైనా స్మార్ట్ ఫోన్ నెంబరు వారివెంట తప్పనిసరిగా తీసుకురావాలని డాక్టర్ మోహన్ దాస్ కోరారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ఎన్ వై కే - మై భారత్ ఆధ్వర్యంలోమాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

నర్సంపేట, నేటిధాత్రి :
మాదక ద్రవ్యాల దుర్వినియోగంలేని సమాజ స్థాపన లక్ష్యంగా వరంగల్ నెహ్రూ యువ కేంద్రం, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్

మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్, సురేష్‌లు యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు.ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారినపడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు.
ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.

ఓరుగల్లులో హైడ్రా కమిషనర్ పుట్టినరోజు వేడుకలు

ఐపీఎస్ ఏవి రంగనాథ్ పుట్టిన రోజున అన్నదానం నిర్వహించిన సయ్యద్ అసద్

కాశీబుగ్గ, నేటిధాత్రి :
ఓరుగల్లులో హైడ్రా కమిషనర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ ఐపిఎస్ అధికారి ఏవి రంగనాథ్ హైడ్రా కమిషనర్ పుట్టినరోజు సందర్భంగా వరంగల్ మల్లికాంబ మనోవికాస దివ్యాంగులకు, సీనియర్ ఐపీఎస్ హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ జన్మదినం సందర్భంగా, కాశీబుగ్గకు చెందిన సయ్యద్ ఆసద్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా దివ్యాంగులు, మనోవికాసకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరంగా సీపీయం పోరాటం చేస్తుంది

కార్మిక, నిరుద్యోగ సమస్యల పోరాటంలో ఎప్పుడు ముందే

పరకాల, నేటిధాత్రి :
పరకాల పట్టణంలో రెండో వార్డులో సిపిఎం శాఖా మహాసభలు నిర్వహించారు. సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ సిపిఎం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ జాతీయ ఉద్యమ పోరాటంలో కమ్యూనిస్టులు విరోచితంగా పోరాటాలు నిర్వహించాలని, ఆనాటి నుంచే నిరుపేదల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ,ప్రజలకు అండగా ఉంటుందని, ఎక్కడ సమస్య ఉన్న అక్కడ స్పందించే తత్వం కమ్యూనిస్టులదని,ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా,గెలిచిన ఓడిన ప్రజలను అంటిపెట్టుకొని ఉండే పార్టీ సిపిఎం అని,ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఎం, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను7 ఎండగడుతూ,నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపుకై, దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, విద్యార్థులు,కార్మిక,కర్షక సమస్యలపై పోరాటాలు నిర్వహించే పార్టీ సిపిఎం అని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, కార్పొరేటు సంస్థలకు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలకు భారంగా మారుతున్న అవేమీ పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజలపై భారాలు మోపడమే బిజెపి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్,సాయి తేజ,సిద్ధు, నరేష్ అనీల్,కుమార్ లు పాల్గొన్నారు.సిపిఎం పరకాల కమిటీ ఎన్నిక పరకాలలో జరిగిన సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం శాఖ కార్యదర్శిగా బొచ్చు కళ్యాణ్,కమిటీ సభ్యులుగా మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్,బొచ్చు ఈశ్వర్, సాయి తేజ ఎన్నుకున్నట్టు తిరుపతి తెలిపారు.

ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని మాట తప్పిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంటా కళావతి

పరకాల, నేటిధాత్రి :
ఇచ్చిన హామీలు మరిచిపోయి అబద్ధాలే అస్త్రాలుగా తెలంగాణ ప్రజలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అధికారంలోకి వచ్చిన తర్వాత 18 ఏండ్లు నిండిన మహిళలకు 2500 రూపాయలు చెల్లిస్తున్నామని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ ఆచరణ సాధ్యం కాని హామీని ఇచ్చి మరోసారి మహిళలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని,ఆసరా పింఛనును ఇంతవరకు 4 వేలకు పెంచలేదని,డబ్బు ఇచ్చే పథకాలను అమలు చేయడం లేదని,ఉద్దెర బేరం పథకాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు.మహిళలు ఇప్పటికైనా ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రహించాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంటా

కళావతి అన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరమార్శ

పర్వతగిరి, నేటిధాత్రి :
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోనే తను విద్యాబోధన చేసిన రాయపర్తి మండలం పేర్కవేడు గ్రామ నివాసి అయిన గారే కమలాకర్, ఎన్ హెచ్ ఆర్ సి గారే జయరాజ్ సోదరుడు, ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను మంగళవారం కలిసి పరామర్శించడం జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపాము. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పర్వతగిరి

మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిలి యాకయ్య, ఎక్స్ ఎం పి టి సి డబ్బేట యాలాద్రి, డబ్బేట నవీన్ , కాంగ్రెస్ నాయకులు అలువాల వేణు గారే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు

పరకాల, నేటిధాత్రి :
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చైర్మన్ రాజిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి,రాయపర్తి మాజీ యంటిసి పర్నం మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు దాసరి బిక్షపతి,బుడిమె రాజయ్య,నల్లెల్ల కుమారస్వామి,బోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి,వైద్యుల వెంకట రాజిరెడ్డి,శానం కుమారస్వామి,ఎండి.రజాక్ మరియు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ,బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి,కడారి విజయ్,బోగం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు

నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :
ఈనెల 20 న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14 అండర్ 17 ఇయర్స్ రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీల నిర్వహణలో భాగంగా దుగ్గొండి మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ బ్రాంచ్‌కి చెందిన ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులు 35 కేజీల విభాగంలో చొప్పరి రామ్ చరణ్,48 కేజీల విభాగంలో ఆకుల సాయి తేజ, 62 కేజీల విభాగంలో ఎంబడి అజయ్, 68 కేజీల విభాగంలో ఎంబడి అక్షయ్, 65 కేజీల విభాగంలో కొండ్లె రుత్విక్ రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులు, కోచ్ ఇటికాల దేవేందర్ ను చైర్మన్ రవి అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని క్రీడలు ఆడడం వలన శారీర దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని మానసిక స్థితి మెరుగుపడుతుందని మానసిక ఒక్తుడులను అలాగే భవిష్యత్తులో గెలుపు ఓటములను

అనుభవించిన వ్యక్తి ఏ సమస్యలు వచ్చిన తట్టుకోగల శక్తి ఒక క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని తెలియజేశారు ఎంతటి సమస్యనైనా ఒక క్రీడాకారులు మాత్రమే తేలికగా తీసుకుంటారని క్రీడలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సైతం ఉద్యోగరీత్యా స్థిరపడడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.అలాగే రాష్ట్రస్థాయిలో వరంగల్ జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని శ్రీ ఆదర్శవాణి క్రీడాకారులను సూచించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ,కోచ్ ఇటికాల దేవేందర్,పిఈటీలు పాషా, విజయ్, సందీప్, చైతన్య,చందన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇల్లును దోచిన దొంగలు

జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీలోని భోగం లక్ష్మీ%ఎ/శీ% రాజయ్య అను వారు 18/10/ 2024 రోజున తన ఇల్లుకు తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు తన కూతురు ఇంటి పక్కన ఇంట్లో ఉంటే మేము ఊరికి వెళ్తున్నాము అప్పుడప్పుడు ఇల్లు వైపు చూడు అని చెప్పి ఊరికి వెళ్ళినారు ఈరోజు ఉదయం లేచి తన కూతురు చూసేవరకు తాళం పగలగొట్టి ఉండడం చూసి తన తల్లికి తెలపగా వచ్చి చూడగా 9000 రూపాయల నగదు మరియు 11 వేల రూపాయల వెండి వస్తువులు పోయినాయి అని గుర్తించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జమ్మికుంటసిఐ రవికుమార్ తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు, ప్రభుత్వ పథకాలు అందజేయాలని మంత్రపురి ప్రెస్ క్లబ్ సభ్యులు డి జె ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో,తోపాటు మండల తహశీల్దార్ కు మంగళ వారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడిపెల్లి అజయ్ మాట్లా డుతూ.. అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అనే తారతమ్యం చూపకుండా కష్టపడే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పత్రికలలో పనిచే స్తున్న జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు, కేటాయిస్తా మన్నారు. దీనిలో భాగంగా అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండానే వివిధ పత్రికల్లో పని చేస్తున్న మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని అన్నారు.అక్రిడిటేషన్ పేరుతో కొంత మందికే ఇంటి స్థలాలు కేటాయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడిపల్లి అజయ్‌తో పాటు వివిధ పత్రిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు కేజిబివి విద్యార్థిని

నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :
మహబూబ్ నగర్ నారాయణపేట జిల్లా దన్యాడలో ఈ నెల 3,4,5 తేదీలలో జరిగిన కుస్తీ పోటీలలో ఎస్జిఎఫ్ -19, 55 కేజీల విభాగంలో దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని బీ.అంజలి తన ప్రతిభని కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. అంతే కాకుండా ఈ నెల 23 నుండి 27 వ తేదీలలో డిల్లీలో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల తెలిపారు.ఇందుకు గాను విద్యార్థిని అంజలిని పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, పిఈటీ లావణ్య, ఉపాధ్యాయినీలు, రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజకుమార్, ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి కందికొండ రాజు తదితరులు అభినందించారు.

మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించండి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి :
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, మంగళవారం మైదంబండ గ్రామస్తులు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు ఇతర గ్రామాలకు వెళ్లాలన్న విద్యార్థులు స్కూళ్లకు కాలేజీలకు వెళ్లాలన్నా చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించా లని, మంత్రి శ్రీధర్ బాబును కోరారు. వెంటనే స్పందిం చిన మంత్రి శ్రీధర్ బాబు, గోదావరిఖని డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బియ్యని శివకుమార్, మైదంబండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బూడిది శ్రీనివాస్, రాజబాబు, మహేందర్, రాజేందర్, రాము, పాల్గొన్నారు.

రోడ్డెక్కిన పోలీస్ భార్యలు

వరంగల్ జిల్లా, నేటిధాత్రి :
శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజల జీవితాలకు, రాజకీయ నాయకుల ఆస్తులకు, రక్షణ కల్పిస్తున్న పోలీసు భార్యలు ఈరోజు రోడ్డెక్కారు. వరంగల్ జిల్లా మామునూరు 4వ బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. కానిస్టే బుళ్లను వెట్టిసాకిరి చేపిస్తూ,కనీసం సెలవులు కూడ ఇవ్వకుండా. కుటుంబానికి దూరం చేస్తున్నారని పోలీస్ భార్యలు కన్నీరు మున్నీ రుగా విలపిస్తున్నారు. అధికారులు తమ సమస్యలను పరిష్క రించాలని కానిస్టేబుళ్ల భార్యలు ఈరోజు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. నిరసనను ఆపేందుకు ఆర్ టీ ఓ ఆఫీస్ నుండి మామునూరు బెటాలియన్ వరకు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. రిజర్వ్ పోలీసుల బాధ లను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి,ని కోరారు.. కొత్త డీజీ రావడం తోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై పోలీసుల కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కోమరం భీమ్ జయంతిని నిర్వహించిన ఆదివాసి నాయకులు

కారేపల్లి, నేటిధాత్రి :
సింగరేణి మండల కేంద్రములో ఆదివాసి అడవి తల్లి ముద్దు బిడ్డ ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన గిరిజన ఆరాధ్య దైవం అయిన ఆ మహనియుడు కోమరం భీమ్ జయంతి వేడుకల సందర్భంగా మండలం లోని పోలీసు స్టేషన్ ఏరియా లోగల కోమరంభీమ్ విగ్రహాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండలం లోని ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం శివరాం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి రాంప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈసాల రాంబాబు సింగరేణి మండల కార్యదర్శి ఈసం భాస్కర్ చుంచు వేంకటేశ్వర్లు గలిగ

రాజేష్ (పండు) తదితరులు పాల్గొన్నారు.

అమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కోఆపరేటివ్ చైర్మన్‌కు వినతిపత్రం

తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల మార్కెట్ యార్డు సొసైటీ కోఆపరేటివ్ చైర్మన్ కొడూరు భాస్కర్ గౌడ్‌కి జిల్లా సిపిఐ పార్టీ పంతం రవిఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడు మావులను వెంట వెంటనే ప్రభుత్వం చెల్లించాలని హమాలీ కార్మికుల వేతనం పెంచాలని ఈరోజు జిల్లెల్ల నాలుగు గ్రామాలకు సంబంధిం చిన హమాలీలు చైర్మన్.కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు మాట్లాడు తూ పెరిగిన నిత్యవసర సరుకులకు ధరలు పెరిగాయని హమాలీలకు వేత నాలుపెంచాలని అమాలి కార్మికులు పనిచేస్తున్న చోట మౌలిక సదుపాయా లు కల్పించాలని అమాలి కార్మిక లోడ్ చేస్తున్న సమయంలో తాడు మావులను వెంట వెంటనే చెల్లించాలని అమాలి కార్మికుల లో ఎక్కువ శాతం పేదరికంతో

జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం తగిన గుర్తింపునిస్తూ ప్రభుత్వం అన్ని పథకాలు మొదటి స్థానం కల్పించాలని కార్మికులు పని సమయంలో ప్రమాదానికి గురైతే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అమాలి కార్మికులకు కూడా భవననిర్మాణ కార్మికులకు ఇచ్చే లేబర్ కార్డు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీలకు సంబంధించిన అన్నిసమస్యలు పరిష్కరించాలని రేపు జిల్లా కలెక్టర్ గారికి వేతనాల పెంపు కొరకు సమస్యల పరిష్కారం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని దీనికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండల కేంద్రాల హమాలీలు నాయకులు హాజరు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు హమాలి సంఘ జిల్లా నాయకులు బచ్చపల్లిశంకర్ పిట్టల బాలయ్య రాయ నర్సు శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

జైపూర్, నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లా జైపూర్ మండ లం ఇందారం గ్రామంలోని శివా లయం మరియు చుట్టుపక్కల నివసించే వారికి త్రాగునీటి సమస్య ఉందని కాంగ్రెస్ పార్టీ జైపూర్ మం డల అధ్యక్షులు మహమ్మద్ ఫయా జుద్దీన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి మంగళవారం రోజున బోర్వెల్ పనులు చేపించడం జరి గింది. త్రాగునీటి సమస్య తీర్చినం దుకు ఇందారం గ్రామ ప్రజలు,

కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజుద్దీన్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మంచి మనసున్న ఎమ్మెల్యేకి త్వరలోనే మంత్రి పదవి దక్కాలని భగవంతుని ప్రార్థించారు.

గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

భూపాలపల్లి, నేటిధాత్రి :
ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్ల య్య అన్నారు. టేకుమట్ల మండల కేం ద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగా ణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన కొమురం భీం జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్ల య్య హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడన్నారు. గిరిజను లలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎం తో కృషి చేశారని తెలిపారు. నిజాం నవా

బు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి వీరోచితంగా పోరాడారని, ఆదివాసీ ల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన నాయకుడిని తెలిపారు. జల్ –జంగిల్ –జమీన్ అని నినదించి ఆదివాసీ ల హక్కులు సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల నాయకుడన్నారు . ఆదివాసీ ల గురించి కొమురం భీం చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల గౌరవ అధ్యక్షుడు నేరేళ్ళ రామకృష్ణ గౌడ్ మండల ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య మండల సహాయ కార్యదర్శి కనుమరుగుల కొంరయ్య రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న చించోడ్ అభిమన్యురెడ్డి

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల్ ముదిరెడ్డిపల్లి గ్రామ పంచా యతీలోని నందిగామ గ్రామంలో పోచ మ్మ, పోతురాజు, నాగులు, బొడ్రాయి దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహో త్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. పాల్గొని దేవతమూర్తులకు ప్రత్యేక పూజ లు నిర్వహించరు..అలాగే కీ.శే. రేణుక దేవి జ్ఞాపకర్థంతో పోచమ్మ అమ్మవారి దేవాలయన్ని సొంత ఖర్చులతో యువ నేత అభిమన్యు రెడ్డి నిర్మించడం జరిగిం

ది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువలతో, పూలమాలలతో సన్మానించి సహాయ సహకారాలు అందించినందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

అంగన్వాడి ఆధ్వర్యంలో గ్రోత్ మేళా ప్రోగ్రాం

చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో సుభద్ర సుజాత కరుణ అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన గ్రోత్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ గౌరవవిజయలక్ష్మి మేడం హాజరైనారు. ప్రతి నెల పుట్టిన నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరి బరువు లు ఎత్తులుఅంగన్వాడీ కేంద్రంలో తీయించుకోవాలని అప్పుడే పిల్లలు వయసులవారిగా పెరగాల్సిన బరువు ఎత్తు సరిగ్గా ఉన్నారా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్న వయసులోనే గుర్తించి మెడికల్ సిబ్బంది సహాయంతో పిల్లలను ఆరోగ్య వంతులుగా తయారు చేయడం మరియు చాలా చాలా కీలకమైన దశ ఐదు సంవత్సరాలలోపు పిల్లలుశారీరక మానసిక కండరాల అభివృద్ధి ఆలోచన శక్తి మెదడు పెరుగుదల నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే చిన్న వయసులోనే పిల్లలకి ఇవ్వాల్సిన సమతుల ఆహారము సరి అయిన వ్యక్తిగత శుభ్రత త్రాగే నీరు వ్యాధి నిరోధక టీ కాలు సమయానుకూలంగా ఇవ్వాలని తల్లులందరికీ వివరించారు అంగన్వాడీ పిల్లలొ జనరల్ నాలెడ్జి పెంపొందించే మాటలు ఆటలు

కథలు పాటలు చిన్న చిన్న ఇంగ్లీష్ పదాలుచేయించా లని టీచర్స్ కు సూచించినారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మౌనిక ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ సూపర్వైజర్ జయప్రద హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి ఆశ వర్కర్ అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

ప్రపంచ హాకీ లెజెండ్ ధ్యాన్చంద్ విగ్రహానికి ఘోర అవమానం

- ఎంతో ప్రతిష్టగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ముక్కలు చేసి మూలక్ పడగొట్టిన అధికారులు
- నాలుగు సంవత్సరాలు గడుస్తున్న తొలగించిన స్థానంలో ప్రతిష్టించని విగ్రహం
- గతంలో క్రీడా సంఘాలు యువజన నాయకులు ప్రశ్నించిన పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు
- మరిచిపోయి మరుగున పడవేసి స్టేడియంలో క్రీడలు కొనసాగిస్తున్న క్రీడా అధికారులు
- మళ్లీ యధా స్థానంలో కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించాలని క్రీడా సంఘాల నాయకుల డిమాండ్
- లేకుంటే చట్ట చర్యలకు ముందుకు వెళ్తామంటున్న క్రీడా సంఘాల నాయకులు
- రాష్ట్రవ్యాప్త ఆందోళనలో ఉత్తమ క్రీడా కారుని అవమానాన్ని విస్తరిస్తామంటున్న క్రీడా సంఘాలు

రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :
ప్రపంచం క్రీడా చరిత్రలో భారతదేశం అట్టడుగు స్థానాన ఏ ఒలంపిక్‌లో కూడా సరైన ప్రదర్శనలు లేక వేలవేలపోయి 100 కోట్ల పైగా జనాభా ఉన్న చిన్న సోమాలియా దేశంతో పోటీ పడలేని పరిస్థితిలో క్రీడలు కొనసాగిస్తున్న సమయంలో ప్రపం చంలోనే భారత దేశ సత్తా శక్తులను చూపెట్టి అత్యుత్తమ క్రీడాకా రుడిగా ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన మేజర్ లెజెండ్ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జీవిత చరిత్ర ఈరోజు విద్యార్థులకు క్రీడాకారులకు ఆదర్శంగా పాఠ్యాంశాలుగా చెప్పబడుతున్న కొన్నిచోట్ల అతని ప్రతిష్టకు దేశ క్రీడా ప్రతిష్టకు భంగం కలిగే సంఘటనలు మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో చోటు చేసుకున్నది గత 16 సంవత్సరాల క్రితం జిల్లా క్రీడా సంఘాలు ఎంతో ప్రతిష్టగా తెలంగాణ రాష్ట్రంలోని రెండవ విగ్రహాన్ని మెదక్ పట్టణం ఇంద్ర గాంధీ స్టేడియం ఎదురుగా నాలుగు రోడ్ల కూడలిలో కంచు విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది ప్రతి ఆయ న జయంతికి క్రీడా సంఘాలు నివాళులర్పించి క్రీడాకారులకు స్ఫూర్తిగా ఆయన గురించి చెప్పడం క్రీడల్లో అభివృద్ధికి ముందు కు వెళ్లడానికి దోహదం చేస్తుందని క్రీడా సంఘాలు భావిస్తూ ఆయన జయంతిని ప్రతి సంవత్సరం ఆయన విగ్రహం వద్ద జరపడం జరుగుతుంది కానీ గతంలో నాలుగు సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసి అధికారులు ఏదో కారణం చెప్పి అక్కడ క్రాక్ టవర్ ఏర్పాటు చేస్తామని ఎంతో గౌరవంతో అధికారికం గా ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని ముక్కలు చేసి తొలగించి ఇప్పటివరకు కూడా స్టేడియంలో మూలన పడవేయడం అవమానకరమైన సంఘటనగా క్రీడా సంఘాలు భావిస్తున్నాయి ఒక రాజకీయ పార్టీ కానీ ఇతర కుల సంఘాలకు కానీ తమ తమ ఉన్నత నాయకులకు చిన్న అవమానం జరిగితే దేశవ్యాప్త రాష్ట్రవ్యాప్త ఆందోళనలు దానిపై కోర్టుకు పోలీస్ స్టేషన్కు వెళ్ల డం జరుగుతుంది అలానే క్రీడా సంఘాల అత్యున్నత గొప్ప మార్గదర్శి మరియు ప్రపంచంలోనే క్రీడలకు లెజెండ్‌గా ఉన్న విగ్రహాన్ని అవమాన పట్టిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవద్దని ఎందుకు చట్టపరమైన చర్యలకు పోవద్దని క్రీడా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి ఈ సంఘటనపై మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామాయంపేట యువజన సంఘాల తాలూకా గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇది భారతదేశ క్రీడా జగత్తుకే

గోరా అవమానం అన్నారు అధికారులకు ఇంత వరకు కూడా ఏమంత ఇంగిత జ్ఞానం లేకుండా ఇప్పటివరకు తొలగించిన ప్రాంతం ఖాళీగా ఉ న్న విగ్రహాన్ని అవమానపర్తి విడగొట్టిన ఇంతకుముందు గతంలో నేను కూడా వార్తల ద్వారా మీడియా ద్వారా హెచ్చరించిన పట్టించు కోలేదన్నారు ప్రత్యక్షంగా కొందరి జిహెచ్ఎంసి అధికారులతో క్రీడా అధికారులతో కూడా మాట్లాడడం జరిగిందన్నారు వారు త్వరలోనే ఏర్పాటు చేస్తామని సంవత్సరాలు గడిచిన మళ్లీ ఆ విగ్రహాన్ని అలానే అవమానపరచడం అక్కడే ఉంచడం క్షమించరాదు అన్నారు ఈ విషయం పై ఆయన ఒక నెలలోనే విగ్రహాన్ని నూతనంగా అక్కడ ప్రతిష్టించడం జరగాలని కోరారు దీనిపై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారిని కూడా కలిసి మెమొరం ఇవ్వడం జరుగుతుందన్నారు దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు కూడా తీసుకోవాలని కొడతామని ఆయన అన్నారు ఇప్పటికైనా క్రీడా అధికారులు జిహెచ్ఎంసి అధికారులు తొలగించిన ప్రాంతంలోని నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కవాతు మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమా న్ని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్. ప్రారంభించరు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు, ఉపయోగించే ఆయుధాలు,

వాహనాలు, ఇతర సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖపై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ప్రజలు, ముఖ్యంగా యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, పోలీసు శాఖపై అవగాహనను పెంచేందుకు దోహదపడతాయని ఎస్పీ డి. జానకి ఐపీఎస్ తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపు కుంటారని ఎస్పీ అన్నారు.

సింగరేణి స్థలం కబ్జాకు గురైతే చూస్తూ ఊరుకోం

- సీఐటీయూ యూనియన్ పై అభండాలు వేస్తే తస్మాత్ జాగ్రత్త
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సాంబారి వెంకటస్వామి

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
సింగరేణి సంస్థలో పని చేసే కార్మికుల రక్షణకు,వారి హక్కులకై అహర్నిశలు పాటుపడుతున్న సిఐటియు యూనియన్ ను యూనియన్, నాయకులను విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సాంబారి వెంకటస్వామి హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సాంబారి వెంకటస్వామి మాట్లాడుతూ... క్యాతనపల్లి మునిసిపా లిటీ పరిధిలోని 22వ వార్డు ఏరియాలో గల సింగరే ణి క్వాటర్ %ూణ% 181 ను సింగరేణి యాజమా న్యం సిఐటియు కార్యాలయానికి కేటాయించిందని, క్వాటర్ పక్కన గల సింగరేణి స్థలాన్ని స్థానిక కౌన్సిల ర్ భర్త స్థలాన్ని చదును చేసి అన్యాక్రాంతం చేసేందు కు కుట్రలు చూస్తున్నారని, కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న చెట్లను సైతం నరికి వేశారని, సింగ రేణి స్థలాన్ని కబ్జాకు గురి చేస్తే కఠిన చర్యలు ఉ ంటాయని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అట్టి సింగరేణి ఖాళీ స్థలంపై, క్వాటర్ లో ఉన్న సిఐటియు కార్యాలయం పై స్థానిక కౌన్సిలర్ భర్త కన్ను పడిందని కార్యాలయాన్ని ఖాళీ చేయించి పక్కనే ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్రలు సైతం చేశాడని ఆరోపిం చారు. యూనియన్ ను తప్పు పట్టేలా వ్యాఖ్యానిం

చడం సరైంది కాదని, కార్మిక,ప్రజా క్షేత్రంలో రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మునిసిపాలిటీ కార్యాలయం నుండి జెసిబిని తెప్పించి సింగరేణి స్థలంలో ఉన్న చెట్లను తీయించడం సరి అయిన పద్ధతి కాదని అన్నారు. చెట్లను తీసివేసే క్రమంలో పక్కనే ఉ న్న సెప్టిక్ ట్యాంకు సైతం పగిలిపోయి దుర్వాసన వెదజల్లుతోందని అన్నారు. ఇకనైనా స్థానిక కౌన్సిలర్ భర్త తన తీరును మార్చుకోవాలని లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ ఉపాధ్యక్షులు వి ఐలయ్య, ఆర్గనైజర్ ఎన్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

ఘనంగా గోండు బెబ్బులి కొమరం భీమ్ జయంతి వేడుకలు

జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా జైపూర్ మం డలంలో ఆదివాసి నాయకపోడు కులస్తులు కొమరం భీమ్ జయంతి సందర్భంగా జైపూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పిల్లలతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. అంగన్వాడి పిల్లలకు పలక లు, స్వీట్స్ అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జుల్,జుంగల్ జమీన్ నినాదంతో నిజం సర్కార్ పై భయంకరంగా పోరాడిన గోండు బొబ్బిలి కొము రం భీం ఆదివాసీలను పీడిస్తున్న నిజాం సర్కార్ కు ఎదుర్కొని నిలబ డ్డాడు. గెరిల్లా తరహా పోరాటాలకు ఆదివాసులను సిద్ధం చేసి నిజాం

కు కంటిమీద కునుకు లేకుండా చేసిన గొప్ప పోరాట వీరుడు ఆదివాసీలను ఏకం చేసి హక్కుల కోసం పోరాటం చేసిన మహా నాయకుడు నేటికీ కొమ రం భీమ్ ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసీలు తమ హక్కుల సాధనకై పోరాటాలు కొనసాగిస్తున్నారు. అయితే సైన్యం తూటాలకు భీమ్ నేలకొరిగాడు. కానీ ఆయన రగిలించిన పోరాటం ప్రభుత్వంలో కదలిక తెచ్చింది. అడవి బిడ్డలకు ప్రత్యేక హక్కులు కల్పించింది అని అన్నారు.

లింక్‌రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నేటిధాత్రి : కుత్బుల్లాపూర్‌లో లింక్‌రోడ్లను వెలుగులోకి తీసుకొచ్చి వాటిని వెంటనే అభివృద్ధి చేసి ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేలా సత్వర చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆయా విభాగాల అధికారులను ఆదేశిం చారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసీఎల్), కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఎన్‌హెచ్–44 హనుమాన్ టెంపుల్ ఫాక్స్‌సాగర్ మీదుగా రాంరెడ్డినగర్ ఇండస్ట్రీయల్ ఏరియా వరకు రూ. 29 కోట్లు, కైసర్ నగర్ హనుమాన్ రెండి ఎల్లమ్మ బండ, మహదేవపురం వెంటర్నరీ హస్పిటల్ వరకు రూ. 30 కోట్లతో లింకురోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనుండగా దీంతో పాటుగా భూదేవిహిల్స్ లింకురోడ్డు పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. లింక్‌రోడ్లను సకాలంలో అభివృద్ధి చేయాలని, దీని ద్వారా ప్రధాన రోడ్లపై నిత్యం ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఆస్కారం ఉంటుందని అధికారులకు సూచించారు.

నాచారంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్, నేటిధాత్రి :
పజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలు, సమస్యల పరిష్కారానికి ప్రణాళికలపై చర్చించారు. నాచారంలో స్కూల్ బస్సులు, పెట్రోల్ ట్యాంకర్లు, గ్యాస్ లారీలు, తదితర వాహనాలతో రద్దీ ఎక్కువగా ఉంటుందని, హబ్సిగూడ జంక్షన్ ప్రాంతంలో ఫ్రీలెఫ్ట్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని స్థానికులు తెలిపారు.
హబ్సిగూడ సిగ్నల్ ప్రాంతంలో రోడ్డును విస్తరించాలని ఎమ్మెల్యేను, అధికారులను కోరారు. యూటర్న్ సమస్యలతో కాలనీలకు వెళ్లే ప్రజలు రాంగ్‌రూట్లో ప్రయాణిస్తున్నారని, వాటిపై తగిన చర్యలు చేపట్టాల న్నారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, నాచారం సీఐ రుద్విర్‌కుమార్, కాప్రా ఈఈ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉండగా కుప్పకూలిన బిల్డింగ్

శిథిలాల కింద పలువురు కూలీలు..!

దెస్క్, నేటిధాత్రి :
కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలింది. భవనంలో కూలీలు పనిచేస్తుండగానే ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో పలువురు కూలీలు భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. బెంగళూరులోని హెరమావు అగార ఏరియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.
భవనం కుప్పకూలిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు, స్థానిక అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల తొలగించి బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణిని కాపాడుకోవాలి

జిల్లా కన్వీనర్ ఏఐసిసిటియు చంద్రగిరి శంకర్

భూపాలపల్లి, నేటిధాత్రి :
సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు, చేయడంలో ప్రభుత్వాలు, పాలకులు విపలమయ్యారు. ఈ నేపథ్యంలో కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. గత అనుభవాలతో గుణ పాఠాలు నేర్చుకొని, రెట్టింపు ఉత్సాహంతో ఈ సింగరేణి కార్మిక వర్గం కోసం రాజీలేని పోరాటాలను రూపొందించుకోవాలి. దాదాపు ఆరు సంవత్సరాల తరువాత సింగరేణిలో గుర్తింపు సంఘం 7వ దఫా ఎన్నికలు ఏఐటీయూసీ 5 డివిజన్ లు గుర్తింపు సంఘాలుగా ఏర్పడినవి. ఏరియా ప్రాతినిధ్య సంఘముగా ఐఎన్ టియుసి 6 డివిజన్ లు గెలిచింది. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కావడం లేదు అని ఏఐసిసిటియు జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు.
ప్రతికూల పరిస్థితిలో పని చేస్తు లోకానికి వెలుగులు నింపే చీకటి సూర్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ఆదాయ పన్ను చర్చించాలని, కార్మికులకు సీనియారిటీ ప్రకారం క్వార్టర్స్ కేటాయించాలని, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్స్, గని వద్ద కార్మికునికి సంబంధిచిన పనిముట్లు సామానులు కల్పించాలని కార్మిక లోకం డిమాండ్ చేస్తుంది. ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి నోచుకోక సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్నవి. సింగరేణిలో ఉపం తల గనులు ఏర్పాటు చేయడం లేదు. గతంలో 56 గనులు ఉంటే 23 కు చేరుకున్నవి. రాష్ట్ర భుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ భూగర్భ గనులు ఏర్పాటుపై దృష్టి సారించడం లేదు. సింగరేణి కార్మికులకు వైద్యం అందించేందుకు డిస్పెన్సరీలు, అస్పత్రులు ఉన్నాయి. కానీ అత్యాధునిక వైద్య సిబ్బంది సౌకర్యం లేదు. సదుపాయాలు లేవు. అందుచేత పరికరాలు లేవని ప్రైవేట్ ఆస్పత్రులకు సిఫారుసు చేస్తున్నారు. దీంతో కార్మికులు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. బదిలీలు, ప్రమోషన్లు లేవు. కార్మికులకు వివిధ అలవెన్సులు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వాలు, గత గుర్తింపు సంఘ నాయకులు వారసత్వ ఉద్యోగాలు పోగొట్టి, మెడికల్ బోర్డు అని పెట్టి 60 సంవత్సరాల సర్వీస్ ను 61 సంవత్సరాలకు పెంచి కార్మికులను అయోమయానికి గురిచేస్తున్నారు. వారసత్వ ఉద్యోగాలు కొనసాగాలని ఎన్నిక కాబడిన గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం యాజమాన్యంపై మరియు ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం లేదు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి, సంస్థ ఉన్నతికి, ఉత్పత్తికి కృషి చేయాలి. అన్ని పిరియాలో ఉన్న సెండింగ్లో ఉన్న ప్రమోషన్లు ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని ఇవ్వడం లేదు. వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి. గుర్తింపు సంఘం ఎన్నికల ఆరు నెలలు కావస్తుంది. దానికి ఆర్ ఎల్ సి నుండి ఇంతవరకు ఎలాంటి అనుమతులు రాలేవు. అన్ని ఏరియాలలో అన్ని యూనియన్లు, యాజమాన్యంతో కలుపుకోవాలి. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో గెలుపు కొరకు కార్మికుల ఓట్లు వాడుకోవడానికి ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. వెంటనే అసెంబ్లీలో, పార్లమెంట్లో తీర్మానం చేయాలి. రిటైర్మెంట్ అయినా ప్రతి సింగరేణి కార్మికునికి కనీస పెన్షన్ 15000/- అందించాలి. రెండు సంవత్సరాల కాలం పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలి.. గెలిచాక గుర్తింపు పత్రం కాలపరిమితిపై తప్పుదారి పట్టిస్తున్న ఏఐటీయూసీ విధానాన్ని కార్మిక లోకం తిప్పికొట్టాలి. ఎన్నికలకు ముందు డిప్యూటీ లేబర్ కమిషనర్ తో జరిగిన సమావేశంలో గుర్తింపు కాలపరిమితి పై అన్ని కార్మిక సంఘాల అభిప్రాయాన్ని కోరగా 15 సంఘాలలో ఐదు సంఘాలు మాత్రమే నాలుగు సంవత్సరాలు కావాలని కోరాయి. మిగతా 11 సంఘాలు రెండు సంవత్సరాలు కావాలని కోరాయి. అట్టి నిర్ణయాన్ని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఢిల్లీలోని చీఫ్ లేబర్ కమిషనర్ కు పంపగా సెంట్రల్ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం రెండు సంవత్సరాల %ర్రూ% పరిమితితో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ డిప్యూటీ సిల్ కి లెటర్ రాస్తారు. గెలిచిన నుండి రెండు సంవత్సరాల వరకు గుర్తింపు సంఘంగా ఉండాలి. కానీ ఇప్పటివరకు లెటర్ అందజేయకపోయేసరికి సంఘాలు నష్టపోవడం జరుగుతుంది.

రామవరం గోధుమ వాగులో ఇసుక దందా నయా మాఫియా

- ఎడ్ల బండ్ల తోలకం, ఆ తర్వాత కుప్పలు వేసి ట్రాక్టర్ల తోలకం
- అధికారంలో వున్న మంత్రికి, ఆప్త మిత్రుడు .లోకల్ లీడర్ గా చలామణి
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మండలం, రామవరం లో నీ ప్రశాంతి నగర్ పంచాయితీ లో అక్రమ ఇసుక దందాలో వ్యాపారులు ట్రెండ్ మార్చారు. ఒక్కప్రుడు అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లును వాడే వారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో ఇసుక వ్యాపారులు ట్రెండ్ మార్చారు.ఎడ్ల బండ్లతో ఇసుక రవాణా చేస్తుంటే, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో, ఎడ్ల బండ్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతుంది.ప్రతి రోజు దాదాపు పదుల సంఖ్యలో ఎద్దుల బండ్లు అక్రమ ఇసుక రవాణాకు తెరలేపినట్లు సమాచార%శీ%. రామవరం లో నీ ప్రశాంతి నగర్ పంచాయితీ లో పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నది అని అధికారులకు తెలిసి కూడా పఠించుకోకపోవడం విడ్డూరం. స్థానికంగా వుండే లీడర్ ఈ ఎడ్ల బండ్ల కు అనుకూలంగా ఉండి వరిదగ్గరి నుండి డబ్బులు వసూలు చేస్తూ ఈ తతంగం అంతా నడిపిస్తున్నాడు అని ప్రజలు వాపోతున్నారు. వాగులో ఇసుక తరలి పోతున పంచాయితీ అధికారులు పట్టించుకోక పోవడం కొసమెరుపు. స్థానిక లీడర్ అధికార పార్టీ లో వున్న ఒక మంత్రి కి , స్థానిక లీడర్ ల కి మిత్రుడు అవడం వలన అధికారులు ఎవరు కూడా ఏమి చేయలేక పోతున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు అని జనాలు గుస గుస లాడుకుంటునారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, నేటిధాత్రి :
మంగళవారం రోజున గంగాధర మండలంలోని మధురానగర్, నారాయణపూర్, మంగపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్లకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,సన్న ధాన్యాలకు ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు 500 రూ.బోనస్ ఇస్తుంది అని రైతులందరూ అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి గింజ కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాలాగౌడ్, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత–శ్రీనివాస్ రెడ్డి, గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

మంచిర్యాల కలెక్టర్

మంచిర్యాల, నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లాలో రైతుల సౌకర్యార్థం 2024 –25 సీజన్ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఏవో కల్పనతో కలిసి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 8 జిన్నింగు మిల్లులు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు రూ. 7521 నిర్ణయించడం జరిగిందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ను ఆవిష్కరించిన డి.ఎస్.పి

చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు చెకుముకి సైన్స్ సంబరాల 2024 పోస్టర్ను ఆవిష్కరించారని చెకుముకి సైన్స్ సంబరాల చిట్యాల మండల కన్వీనర్ సూదం సాంబమూర్తి తెలిపారు ఈ సందర్భంగా డి.ఎస్.పి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి ఈ చెకుముకి సైన్సు సంబరాల టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని డీఎస్పీ అన్నారు . ఈ కార్యక్రమంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్పై అవగాహన కొరకు ఈ చెకుముకి సంబరాల టాలెంట్ టెస్ట్ నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందని మాట్లాడదం జరిగింది చెకుముకి సైన్సు సంబరాల మండల కన్వీనర్ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ నవంబర్ ఏడో తారీఖున పాఠశాల స్థాయిలో నవంబర్ 21న మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ టెస్ట్ ఉంటుందని విద్యార్థులందరూ ఈ చెకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ టెస్ట్ కు సిద్ధం కావాలని మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో చిట్యాల మొదటి ఎస్సై శ్రావణ్ కుమార్ రెండవ ఎస్సై ఎండి శాఖన్ ప్రొబేషనరీ ఎస్ఐలు మహేష్ రాజశేఖర్ ఉపాధ్యాయులు కూచనపల్లి శ్రీనివాస్ బండారు సదయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా గోండు బెబ్బులి కొమరం భీం జయంతి

వరంగల్ జిల్లా, నేటిధాత్రి :
తెలంగాణ గోండు బెబ్బులి కొమరం భీం జయంతి న్యూ లయోలా హై స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కొమరం భీమ్ చిత్రపటానికి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ మరియు ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పిల్లల్ని ఉద్దేశించి కరస్పాండెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ జల్ జమీన్ జంగల్ అనే ఉద్యమాన్ని ఆనాటి నిజానికి వ్యతిరేకంగా, ఆదివాసీల హక్కుల కోసం పోరాడినటువంటి తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ అని అన్నారు ఇక్కడ అన్యాయం జరిగితే ఆ అన్యాయాన్ని ప్రశ్నించడం తెలంగాణ ప్రాంత ప్రజల రక్తంలోనే ఉందని ఇక్కడ ప్రజలు విరోజిత పోరాటాలు చేసిన చరిత్ర ఉందని ఆ చరిత్రను కనుమరుగు చేశారని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని మహనీయుల చరిత్రలను ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నామని మరింత విశ్లేషణలు చేసి వారి చరిత్రను స్పష్టంగా ఈ ప్రపంచానికి ముఖ్యంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో పాఠ్యాంశాలుగా మన మహనీయుల చరిత్రను ఏర్పాటు చేసి బోధించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో ముత్యాలమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన

ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, నేటిధాత్రి :
త్వరలో ముత్యాలమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, బస్తీ ప్రజలతో మాట్లాడారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కుంభాభిషేకం, మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు ఎలాంటి రాజకీయ ప్రమేయాలు లేకుండా బస్తీ వాసుల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. ఉద్రిక్తతలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉండాలనేది మా ఆలోచన అన్నారు. భక్తులు సంయమనం పాటించాలన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహిస్తామన్నారు.

కళాశాల తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ విద్యాధికారి

చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకి క్రమం తప్పకుండా రావాలని చక్కని క్రమశిక్షణతో ఉండాలని ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలని, కళాశాలకి విద్యార్థులు వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు తదనంతరం అధ్యాపక బృందంతో చక్కని ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. తరగతుల వారిగా పరిశీలన చేశారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి దారుణ హత్య

జగిత్యాల జిల్లా, నేటిధాత్రి :
జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రధాన అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. సంతోశ్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు.. ఆ తర్వాత కత్తితో పొడిచినట్లు స్థానికులు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణిం చినట్లు వెల్లడించారు. ఇక, గ్రామంలో రాజకీయ కక్షలే హత్యకి ప్రధాన కారణమని తెలుస్తుంది. దీంతో జగిత్యాల– ధర్మపురి ప్రధాన రహదారిపై బైఠాయించిన జీవన్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లా డుతూ.. తమ్మునిలాంటి వాడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాలలో బీఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా.. లేదంటే కాంగ్రెస్ రాజ్యం నడుస్తుందాని అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నాయకులకే రక్షణ కరువైందని మండిపడ్డారు.

ప్రసాదంలో మత్తు కలిపి భక్తురాలిపై పూజారి అత్యాచారం

దెస్క్, నేటిధాత్రి :
ఆలయానికి వచ్చిన మహిళపై పూజారి అత్యాచారానికి పాల్పడిన ఘటన రాజస్థాన్‌లో వెలుగు చూసింది. బాధితురాలు పూజారిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అతనిపై కేసు నమోదైంది. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు.. సికార్ జిల్లాలోని ఓ ఆలయంలో బాబా బాలక్ నాథ్ అనే వ్యక్తి పూజారిగా పనిచేస్తున్నాడు. దైవ దర్శనం కోసం ఆలయానికి వెళ్లిన బాధిత మహిళతో పరిచయం పెంచుకుని కుటుంబ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని నమ్మించాడు. దేవుడికి ఇచ్చిన ప్రసాదం తింటే సమస్యలు తగ్గుతాయని నమ్మించి.. మత్తుమందు కలిపిన ప్రసాదం ఇచ్చాడు. ప్రసాదం తిని స్పృహ కోల్పోయిన మహిళ తనపై మూడు సార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ దారుణాన్ని కెమెరాలో రికార్డ్ చేశాడని తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఈ ఘటన.. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపేస్తామని, వీడియోను నెట్‌లో అప్‌లోడ్ చేసి వైరల్ చేస్తానని అనుచరులు బెదిరించారని బాధితురాలు వెల్లడించింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు కేజీ నమోదు చేసారు.

ప్రధాన రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేయించిన రెవెన్యూ అధికారి అశోక్ కుమార్

దెస్క్, నేటిధాత్రి :
దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారి పైన మరి యు ఆంధ్ర ప్రాంతాలైనటువంటి కన్నాయిగూడెం సీతంపేట చింతలగూడెం తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని తానే తన సొంత ఖర్చుతో దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారి అయిన మామిడి అశోక్ కుమార్ వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజల మన్ననలను పొందారు కావున వారి గొప్ప మనసుకి భద్రాచలంలోని ఫారెస్ట్ డెవలప్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య వారి క్యాంపు కార్యాలయంలో పిలిపించి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యాక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్ గారు,టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్ గారు,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్, చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వాజేడు మండల అధ్యక్షులు డెనర్జన్ పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ – డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయిని

దెస్క్, నేటిధాత్రి :
దక్షిణ మధ్య డివిజనల్ రైల్వే మెనేజర్ "భర్తేష్ కుమార్ జైన్" గారితో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు "శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి" గారు సమావేశం అయ్యారు. రద్దీ ప్రాంతంగా ఉన్న కాజీపేట ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణం కోసం రైల్వే స్టేడియంలో ఎకరం స్థలం కేటాయించవలసిందిగా డి ఆర్ ఎం గారికి వినతి పత్రం అందజేశారు. రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రతి ప్రయాణికులు కాజిపేట్ మీదుగా వెళ్తున్న విషయాన్నీ డివిజనల్ రైల్వే మెనేజర్ గారికి తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా బస్ స్టేషన్ నిర్మాణానికి సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రధాన రహదారి వెంట ఉన్న రైల్వే స్టేడియంలో నుంచి నూతన స్థలం కేటాయించినచో ట్రాఫిక్ ని నివారించవచ్చని సూచించారు. ఈ విషయాలపై సమీక్షించి, తక్షణ చర్యలు చేపడతామని %ణ=వీ% హామీ ఇచ్చారని, తన అభ్యర్థనలపై రైల్వే సానుకూలంగా %ణ=వీ% స్పందించినందుకు ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలియజేశారు.

జాకారం గర్ల్స్ ఎస్ఎంఎచ్,హాస్టల్ లో వార్డెన్ ఎవరు ఎస్ఎఫ్ఐ

ములుగు, నేటిదాత్రి:
ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగులోత్ రమేష్ ములుగు జిల్లాలోనే జాకారం ఎస్ఎంఎచ్ హాస్టల్లో వార్డెన్ ఎవరు అని గూగులోత్ రమేష్ నాయక్ అన్నారు అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేస్తూ సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని ఎస్ఎఫ్ఐ జిల్లా





నాయకులు రమేష్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ జాకారం బాలికల హాస్టల్లో కాంపౌండ్ వాల్ ఏ సమయంలో కూలిపోతుందని చెప్పలేని పరిస్థితిలో ఉందని అన్నారు అలా ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు అదే విధంగా హాస్టల్ గ్రౌండ్లో గడ్డి చెట్లు ఎక్కువ పెరగటం వలన హాస్టల్లోకి పాములు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు అదే విధంగా వంట షెడ్డు దగ్గర పాకూరు, పాకూరు ఉండటం వలన జారి కింద పడే ప్రమాదం ఉందని వారు హాస్టల్ ని వార్నింగ్ పట్టించుకోలేక హాస్టల్లోకి గేదలు వస్తున్నాయని వారు డిమాండ్ చేశారు వెంటనే అధికారులు స్పందించి జాకారం బాలికల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు

మానవత్వాన్ని మరిచిన బంధువులు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కూకట్ల రాజవ్వ ను ప్రాణం ఉండగానే స్మశాన వాటికకు తరలించినబంధువులు కొద్దిరోజుల క్రితం తన భర్త మరణించడంతో గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికురాలుగా కొన్ని రోజులు పని చేయగా ఆరోగ్య పరిస్థితి సహకరించడంతో మంచానికే పరిమితమైన రాజవ్వ వారి బంధువులు నేనంటే నేను తీసుకెళ్లి పోతానని చెప్పడంతో తన మేనల్లుడు కూకట్ల తిరుపతి తీసుకెళ్లడంతో ఆరోగ్య పరిస్థితి బాగాలేక కొన ఊపిరితో ప్రాణం ఉండగానే తన మేనత్త రాజవరస్మశానంలోకి తీసుకెళ్లి వదిలిపెట్టారు దీనిపై స్పందించిన మండల పోలీసులు విచారణ చేయగా ఆరోగ్యం బాగాలేక ఉన్న ఆమెను ఆసుపత్రులో చూపించి వైద్య పరీక్షలు చేయించి తదుపరి వారి బంధువులకు గాని వృద్ధాశ్రమంలో చేరిపించాలని వారు తెలియజేశారు దీనిపై విచారణ చేసి చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని సంబంధితపోలీస్ శాఖ వారు తెలిపారు ముందుగా ఆమె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వారి బంధువులకు సూచించారు

జమ్మికుంట పట్టణ అభివృద్ధి లక్ష్యం

జమ్మికుంట, నేటిధాత్రి:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు, 25వ వార్డులలో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆ బాధి జమ్మికుంటలో 5 లక్షల రూపాయల నిధులతో సైడ్ డ్రైన్ పనులను మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. అదేవిధంగా గణేష్ నగర్ రోడ్ నెంబర్ వన్ లో 25 వ వార్డులో ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు తో పాటు కమిషనర్ ఆయాజ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణాన్ని అన్ని హంగులతో సమగ్రంగా అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని, ప్రతి వార్డులో ఇప్పటికే సీసీ రోడ్లతో పాటు మురికి

కాలువలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలందరూ కూడా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించుతూ సకాలంలో నీటి బిల్లులతోపాటు ఇంటి బిల్లులు కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చు మాధవి శివకుమార్, దయ్యాల శ్రీనివాస్ ,భోగం వెంకటేష్ తో పాటు ఎర్రబెల్లి సంపత్ రావు, వెంకన్న తదితరులుపాల్గొన్నారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన ఎర్ర రాజ కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని మున్సిపల్ చైర్మన్ తో పాటు కమిషనర్ కౌన్సిలర్లు వ్యక్తం చేశారు.

ఎరువుల అమ్మకాలను ఈ-పాస్ యంత్రాలతో నిర్వహించాలి

➤బిజిల్లా వ్యవసాయ అధికారి ఆఫ్షాల్ బేగం

చందుర్తి, నేటిధాత్రి:
రైతులకు ఎరువుల అమ్మకాలను ఈ-పాస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి ఆఫ్షాల్ బేగం సూచించారు. మంగళవారం చందుర్తి మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలను ఈపాస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) రమేశ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలించి పరీక్షలకు పిల్లలను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ మండల విద్యాశాఖ అధికారి వినయ్ కుమార్, టీచర్లు ఉన్నారు.

ఆల్ ఇండియా కన్స్ట్రక్షన్స్

వర్కర్స్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఆదం ఎన్నిక

భూపాలపల్లి, నేటిధాత్రి:
ఆల్ ఇండియా కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఆదం ఎన్నిక ఆదం ను బిల్లింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్. అన్నారు బిల్లింగ్ రంగంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి ప్రమాద బీమా లేదు లేబర్ కార్డు అందరూ తీసుకోగలరు అని కోనంకి ఆదం అన్నారు. నన్ను నియమించిన మల్లేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

పత్తి రైతులను దళారుల నుండి కాపాడాలి

▶▶సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

చేర్యాల, నేటిదాత్రి:
చేర్యాల ప్రాంతం లో రైతులు పండించే పత్తి నీ కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారంగా పత్తి కొనుగోలు చేపట్టాలని సిపిఎం పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగర వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక తహశీల్దార్ మహమ్మద్ సమీర్ ఖాన్ గారికి సిపిఎం పార్టీ మండల పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో రైతులు పత్తి పంటను ప్రధాన పంటగా వేలాది ఎకరాల్లో సాగు చేయడం జరిగిందని.

ఎండనక, వాననక రైతులు కష్టపడి వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారని సరైన గిట్టుబాటు ధర రాక రైతులు ఆవేదన చెందుతున్నారు అన్నారు ఇది ఇలాగే కొనసాగితే ఈ ప్రాంత రైతులను ఏకం చేసి సిపిఎం పార్టీ, పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని పత్తి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆముదాల నర్సిరెడ్డి, గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, ఎండి కరీం, గుండ్ర రవీందర్, పోన్నమైన సిద్ధులు, గర్నపెల్లి చంద్రం, యాదారం బ్రహ్మయ్య,కొమ్ముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు

కోరపల్లి ప్రాథమిక పాఠశాలల్లో సన్మానం

జమ్మికుంట, నేటిధాత్రి:
అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎక్సలేన్స్ అవార్డు-2024 కార్యక్రమాన్ని హైదరాబాదుకు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారు హైదరాబాదులోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం ఎంపికైన సందర్భంగా సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ గారు మరియు ముఖ్య అతిథులు పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్ లాల్ గారు టీచర్ ఎక్సలేన్స్ అవార్డును ప్రధానం చేస్తూ సన్మానించారు .ఈసందర్భంగా ఈరోజు సాయంత్రం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో బలరాం గారిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బెట రవీందర్, ఎస్ .కుమారి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఉపాధ్యాలు , విధ్యార్థులు పాల్గొన్నారు.

ఈ 24 న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

♦ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజకుమార్

భూపాలపల్లి, నేటిధాత్రి:
రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి పెరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం వల్లనే అవినీతి పెరిగిపోయిందని గత నాలుగు సంవత్సరాలు స్ట్రక్చర్ మీటింగ్లో జరగక అనేక కార్మిక సమస్యలు పరిష్కారానికి నోసుకోలేదని పేర్కొన్నారు. కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల వయసు 35 నుండి 40 సంవత్సరాల వరకు పెంచడం జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి నర్కులర్ ఇవ్వలేదని పేర్కొన్నారు. 35 సంవత్సరాల వయసు కలిగిన పెండింగ్ దరఖాస్తులు 400 ఉన్నాయని, మారుపేరు కు సంబంధించిన

సమస్యల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్లలో చర్చించడం జరుగుతుందని అన్నారు. 2021 నుండి స్ట్రక్చర్ మీటింగ్లో జరగలేదని, క్యాడర్ స్కిన్ పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నామని మైనింగ్ స్టాఫ్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సింగరేణి అవినీతి అధికారులు రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి మనుగడ ప్రమాదకరంగా మారిందన్నారు. రాజకీయ నాయకులు కార్మిక సంఘాలు అవినీతిని నిర్మూలించవలసిన బాధ్యత ఉందని అన్నారు. యాజమాన్య వైఫల్యం వాళ్లనే సింగరేణి మనుగడ ప్రమాదకరంగా మారిందన్నారు. కార్మికుల సొంతింటి కాలనీరవేర్చే విధంగా అట్లాగే కొత్త మైన్స్ రావడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఈనెల 24న సింగరేణిలో దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో అవినీతిని నిర్మూలించి నూతన బావులను ఏర్పాటు చేసే విధంగా ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో 250 కోట్ల డ్రగ్స్ సీజ్

గాంధీనగర్, నేటిధాత్రి:
గుజరాత్‌లోని భరూచ్ జిల్లా అంక్‌లేశ్వర్ జీఐడీసీ ప్రాంతంలోని అవ్‌సర్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి రూ.250 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న ట్టు అధికారులు తెలిపారు. సూరత్, భరూచ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రూ.14.10 లక్షల విలువైన 141 గ్రాముల ఎండీ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 427 కిలోల అనుమానిత మాదక ద్రవ్యాలను పరీక్ష కోసం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపారు. అవ్‌సర్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ విశాల్ పటేల్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు

అరెస్ట్ చేశారు. ఇటీవల అంక్‌లేశ్వర్ ప్రాంతంలోనే రూ.5 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశారు.

సరిహద్దు వివాదంపై భారత్-చైనా మధ్య అంగీకారం

న్యూఢిల్లీ, నేటిధాత్రి: భారత్-చైనా మధ్య తూర్పు లధక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద గత కొన్నేండ్ల నుంచి కొనసాగుతున్న ప్రతిష్టంభనపై ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చల్లో కీలక ముందడుగు పడింది. ఎల్ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారానికి వచ్చినట్టు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత్-చైనా మధ్య గత కొన్నివారాలుగా దౌత్య, సైనిక స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ చర్చల ఫలితంగా ఎల్ఏసీ వెంబడి గస్తీ ఏర్పాట్లపై అంగీకారం కుదిరిందని, ఇది తూర్పు లధక్‌లో బలగాల ఉపసంహరణకు దారితీస్తుందని తెలిపారు. రష్యాలో జరుగనున్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) శిఖరాగ్ర సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్న వేళ ఈ పరిణామం చోటు చేసుకున్నది. దీనిని కీలక పురోగతిగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపనున్నట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఈ విషయమై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గల్వాన్ లోయలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగినప్పటి నుంచి తూర్పు లధక్ సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. 2020 జూన్ 15న జరిగిన ఆ ఘర్షణలో 20 మంది భారత జవాన్లు, దాదాపు 40 మంది చైనా సైనికులు మరణించిన విషయం విదితమే. ఆ తర్వాత తాత్కాలికంగా బలగాలు వెనక్కి వెళ్లినప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడలేదు.

భారత్ లౌకిక దేశంగా ఉండొద్దా?

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
రాజ్యాంగ పీఠిక నుంచి సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను తొలగించాలంటూ దాఖలపై ప్రజాప్రయోజన వ్యాజ్యాలను విచారించిన సుప్రీంకోర్టు పిటిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషలిస్ట్, సెక్యులర్ పదాలు రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో భాగమని కోర్టులు ఇప్పటికే పలు తీర్పుల్లో నొక్కి చెప్పాయని పేర్కొంది. ఈ రెండు పదాలను రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలంటూ బీజేపీ నేత, మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి సహా పలువురు దాఖలు చేసిన వ్యాజ్యాలను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్, అడ్వకేట్ అయిన విష్ణుశంకర్‌జైన్ తన వాదనలు వినిపిస్తూ 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణపై పార్లమెంటులో అసలు చర్చే జరగలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జస్టిస్ ఖన్నా.. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు కల్పించడమేనని, దాని భావన సమానత్వమేనని స్పష్టం చేశారు. దీనిని పాశ్చాత్య ధోరణిలో చూస్తే వేరే అర్థం వస్తుందని పేర్కొన్నారు. సెక్యులరిజం అనే పదం కూడా అంతేనని నొక్కి చెప్పారు. మరో న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ్ తన వాదనలు వినిపిస్తూ ఇందిరాగాంధీ ప్రభుత్వం అత్యయిక స్థితి విధించిన సమయంలో ఈ సవరణ ప్రభావితమైందని చెప్పారు. లాయర్ల వాదనలకు జస్టిస్ ఖన్నా స్పందిస్తూ.. 'భారత్ లౌకిక దేశంగా ఉండాలనుకోవడం లేదా?' అని ప్రశ్నించారు. సుబ్రమణ్యస్వామి కూడా తన వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.

అన్నయమ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

అమరావతి, నేటిధాత్రి:
ఏపీలోని అన్నమయ్య జిల్లాలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోగా మరొకరు చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందారు. చిత్తూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న సీఎంఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆటో ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. అన్నమయ్య జిల్లా దేవపట్ల పంచాయతీ వంగమల్లవారిపల్లిలో చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాల్లో పాల్గొని ఆటోలో తిరిగి వస్తున్న ఓ కుటుంబం చిత్తూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను వేగంగా ఢీ కొట్టింది. ఆటోలో ఉన్న 9 మందిలో నలుగురు మృతిచెందగా, ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. షాహీరబీ,నూరుల్లా, ఖాదర్‌వల్లి, బావాజాన్‌లు స్పాట్‌లో చనిపోగా చికిత్సపొందుతూ దిల్సాద్ అనే మహిళ మంగళవారం మృతి చెందింది. మృతి చెందిన నలుగురి మృతదేహాలను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గురైన వారంతా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. కలకడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి రాంచంద్రారెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు

మహేశ్ బాబు ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి స్పెషల్ క్లాసులు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న చిత్రం ఎస్ఎస్ఎంబీ 29 . బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ఎస్ఎస్ రాజమౌళి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ సినిమాను 2025లో సెట్స్‌పైకి తీసుకెళ్లనుండగా. తాజాగా ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఎస్ఎస్ రాజమౌళి ఈ సినిమా కోసం తొలిసారి ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) వినియోగించబోతున్నాడట. జక్కన్న సినిమా అంటే సాధారణంగా వీఎఫ్ఎక్స్ హైరేంజ్‌లో ఉంటుందని తెలిసిందే. అయితే ఈ సారి మాత్రం ఏఐని భారీ స్థాయిలో వినియోగించాలని ఫిక్స్ అయ్యాడట. ఈ మేరకు ఏఐపై అవగాహన కోసం జక్కన్న ప్రత్యేక తరగతులకు కూడా హాజరవుతున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ సమాచారం.సినిమాలోని కొన్ని పాత్రలు, జంతువులను సృష్టించేందుకు ఏఐ టెక్నాలజీని వాడబోతున్నాడని ఇన్‌సైడ్‌టాక్. మొత్తానికి ఇప్పటివరకు వీఎఫ్ఎక్స్‌తో మ్యాజిక్ చేసిన జక్కన్న ఈ సారి ఏఐతో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీలో హాలీవుడ్ స్టార్‌తో వివిధ భాషలకు చెందిన నటీనటులు కనిపించబోతున్నారట. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జక్కన్న టీం ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తుంది.

ఓరుగల్లులో పొట్టేలు సినిమా యూనిట్

నేటిధాత్రి, వరంగల్

టాలీవుడ్ బ్యూటీ అనన్య నాగళ్ల, యువ చంద్ర కృష్ణ లీడ్ రోల్స్ పోషిస్తోన్న చిత్రం పొట్టేల్. అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇదే క్రమంలో వరంగల్ వెంకటరమణ థియేటర్లో పొట్టేలు సినిమా యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది అని తెలిపారు సినిమా యూనిట్. పొట్టేలు సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో యువ చంద్రశేఖర్, హీరోయిన్ అనన్య నాగమల్ల పాల్గొన్నారు

ఓటీటీలో కార్తీ సత్యం సుందరం సందడికి టైం ఫిక్స్..!

కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ , అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటించిన కోలీవుడ్ ప్రాజెక్ట్ మెయ్యళగన్ 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదలైంది. తమిళంలో సెప్టెంబర్ 27న, తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 28న విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. ఇక ఓటీటీలో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. నెట్‌ఫ్లిక్స్‌లో అక్టోబర్ 27న ప్రీమియర్ కానుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో సందడి చేయనుంది. కార్తీ, అరవింద్‌స్వామి మధ్య అనుబంధం నేపథ్యంలో భావోద్వేగపూరిత సన్నివేశాలతో సాగే ఈ చిత్రం ఓటీటీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని హెూం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్య- జ్యోతిక రాజశేఖర్, కర్పూర సుందర పాండ్యన్‌తో కలిసి తెరకెక్కించారు. ఈ చిత్రంలో రాజ్ కిరణ్, శ్రీదివ్య, స్వాతి, దేవదర్శిణి, జయప్రకాశ్, శ్రీరంజిని ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి 96 ఫేం గోవింద్ వసంత సంగీతం అందించాడు.



రాజాసాబ్‌బర్త్‌డే బొనాంజా

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాజాసాబ్' కోసం ఆయన అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఏప్రిల్ 10న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని రొమాంటిక్, హారర్ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తినెలకొని ఉంది. కొద్ది మాసాల క్రితం విడుదల చేసి గ్లింప్స్ సినిమాపై మరింత అంచనాలను పెంచింది. ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజుని పురస్కరించుకొని సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను వెల్లడించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ అల్ట్రా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇంతకుముందెప్పుడూ చూడని రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారని, అభిమానులకు పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నాడని మేకర్స్ తెలిపారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.

శ్రద్ధాకపూర్ టాలీవుడ్ ఎంట్రీ

బాలీవుడ్ అగ్ర కథానాయిక శ్రద్ధాకపూర్ తెలుగు చిత్రసీమలో అరంగేట్రానికి రంగం సిద్ధమైందని సమాచారం. వివరాల్లోకి వెళితే.. నానితో 'దసరా'వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించాడు యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మాత. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో శ్రద్ధాకపూర్‌ను కథానాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. ఇప్పటికే ఆమెతో చిత్ర బృందం సంప్రదింపులు జరిపిందని, కథలోని కొత్తదనంతో శ్రద్ధాకపూర్ ఈ సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. ఎప్పటి నుంచో దక్షిణాది అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్నది శ్రద్ధాకపూర్. ఈ నేపథ్యంలో నాని చిత్రం ద్వారా ఆమె టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం. ఈ విషయంలో చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

క మిస్టరీ ఏంటో

కిరణ్ అబ్బవరం టీం ట్రైలర్ అప్‌డేట్

కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తో పాటు సినిమాపై నూవర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీనిక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యాన్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్‌స్కోర్ అందిస్తున్నాడు.

బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

వాటర్‌జి
గ్రీన్ టీ
బ్లాక్ కాఫీ
వాటర్ సైడర్ వినిగర్ వాటర్
హెర్బల్ టీ
ఎలక్ట్రోలైట్ వాటర్
కొబ్బరి నీరు
లెమన్ వాటర్

పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లోసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.

శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

ఓ పాతకురాలు

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం.. సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!

శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోళీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు

ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో

సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

రోజు ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..

అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు

ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా
అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

రాగులు తింటే ఎన్నో లాభాలు?

రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!

ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

నేటిధాత్రి 20 YEARS ANNIVERSARY

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 ఏళ్ల వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...

మీ కట్టా శివసుబ్రమణ్యం, డైరెక్టర్ 8520007444

మీ కట్టా రాఘవేంద్ర రావు, ఎడిటర్ 9908658888, 8297779999

డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

- నాడు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు
- అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం
- డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు
- డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా
- అమరావతి డ్రోన్ సమ్మిట్'లో సీఎం చంద్రబాబు

అమరావతి,నేటిధాత్రి:

డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమిలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలసీని తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మెషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమయంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు వంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్ధాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈజ్ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

చంద్రబాబుది ఎప్పుడూ ముందు చూపే

- భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు
- 1995లోనే విజన్ 20 గురించి చెప్పారు
- ఆనాడు బాబు కృషి వల్లనే హైదరాబాద్ అభివృద్ధి
- ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గురించి ఆలోచన చేస్తున్నారు
- టెక్నాలజీ అభివృద్ధిపై బాబు ఎప్పుడూ విజినరీయే
- డ్రోన్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి రామ్మోహన్ పొగడ్తలు

అమరావతి,నేటిధాత్రి:

సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటారని, భవిష్యత్ ఎలా ఉంటుందో ముందే ఊహిస్తారని డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు. దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని.. భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. డ్రోన్ నెట్‌వర్క్‌లో ఎంతో పొటన్షియల్ ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్‌లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్‌లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్‌లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చి జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు. 6000 మంది కంటే ఎక్కవ మంది ఈ ఈవెంట్‌లో పాల్గొనాలని ఉత్సాహం చూపారన్నారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే ఏపీ డ్రోన్ హబ్‌గా మారాలని కోరుతున్నానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

గురుకులాలను బాగు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్

మెదక్ జిల్లా ,నేటిధాత్రి:

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయపడటం దురదృష్టకరమని అన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని.. ప్రభుత్వ పట్టింపు లేనితనం పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణమయ్యాయని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయని మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్

రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది : కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు.

ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

మీకు.. మీ పార్టీకి ఓ దండం..

- ఇకనైనా మమ్మల్ని బతకనివ్వండి..
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్

జగిత్యాల,నేటిధాత్రి:

మీకు.. మీ పార్టీకి ఓ దండం.. ఇకనైనా మమ్మల్ని బతనివ్వండి' అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ప్రధాన అనుచరుడు, జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి (58)ని దారుణంగా హత్య చేయడంతో రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. గంగారెడ్డి హత్యను నిరసిస్తూ తన అనుచరులతో కలిసి జగిత్యాల-ధర్మపురి రహదారిపై జీవన్ రెడ్డి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌తో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మాకు నలుగురికి సేవ చేయడమే తెలుసు.. ఏదైనా స్వచ్ఛంద సంస్థ పెట్టుకుని అయినా ప్రజలకు సేవ చేస్తా. ఇక మీకు.. మీ పార్టీకి ఓ దండం. ఇకనైనా మమ్మల్ని బతకనివ్వండి. ఇంతకాలం అవమానాలకు గురైనా తట్టుకున్నాం.. మానసికంగా అవమానాలకు గురవుతున్నా భరించాం.. కానీ ఇవాళ భౌతికంగా లేకుండా చేస్తే ఎందుకు.'అని అడ్లూరి లక్ష్మణ్‌ను జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడు, జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి హత్య జగిత్యాల జిల్లాలో సంచలనం రేపింది. తన ప్రధాన అనుచరుడి హత్య గురించి తెలియగానే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. గంగారెడ్డి హత్యను నిరసిస్తూ ఆస్పత్రి ఎదుట ఆయన ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ నాయకుల్నే ఇంత దారుణంగా హత్య చేసిన తర్వాత అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా? లేవా? అని ప్రశ్నించారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. క్రీయాశీలకంగా పార్టీలో పనిచేస్తే చంపేస్తారా అని ప్రశ్నించారు. గంగారెడ్డిని చంపిన వారిని పట్టుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు.

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కేటీఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,నేటిధాత్రి:

పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘూఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ వర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అననారు.

కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్,నేటిధాత్రి:

కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు.

ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్స్
- అప్రమత్తం అయిన పోలీసులు..

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్‌ను పంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొన్ని పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, ఉదయం 11 గంటల్లోపు అన్ని స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగులు అందులో హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉదయం దిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. పేలుడు తీవ్రతకు ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించింది. పాఠశాల గోడ కూలిపోవడంతోపాటు సమీపంలో ఉన్న దుకాణాలు, కార్లు దెబ్బతిన్నాయి. సమీపంలోని మట్టి, అక్కడ గుర్తించిన తెల్లని పౌడర్ నమూనాలనూ ల్యాబ్‌కు పంపించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇక్కడ ఎన్ఎస్‌జీ రోబోలను మోహరించింది. ఇటీవలికాలంలో బాంబు బెదిరింపులు ఓ సమస్యగా మారాయి. గత కొద్దిరోజులుగా విమానయాన సంస్థలకు ఈ బూటకపు సందేశాలు ఎక్కువయ్యాయి. దాంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇటు ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నో జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు.

అప్రమత్తం అయిన పోలీసులు.. దుండగుల కోసం ఆరా

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999